ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 84 | బుధవారం 26, నవంబర్ 2025 | పేజీలు: 08 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com

## సర్పంచ్ ఎన్నికలకు
# మోగిన నగారా




**మూడు విడతలుగా ఎన్నికలు**
**డిసెంబర్ 17 కల్లా ముగియనున్న పోలింగ్**
**గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి**

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగాపంచాయతీ-సర్పంచ్ ఎన్నికల మిగతా 2లో..

## అయోధ్య రామాలయంపై
# ధర్మధ్వజం

**ఆవిష్కరించిన**
**ప్రధాని నరేంద్రమోడీ**
**అభిజిత్ ముహూర్తంలో**
**ఘనంగా ధ్వజారోహణ**
**హాజరైన ఆర్ఎస్ఎస్ చీఫ్,**
**యూపీ సీఎం, ప్రముఖులు**
**అయోధ్య నగరమంతా**
**రామనామ సంకీర్తనలు**



**ప్రజాస్వరం, ఉత్తరప్రదేశ్:**

ఉత్తరప్రదేశ్‌లోని పవిత్ర నగరం అయోధ్యలో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. శ్రీరామజన్మభూమి రామమందిరం గర్భగుడిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా కాషాయ వర్ణంలోని ధర్మధ్వజాన్ని అంగరంగ వైభవంగా ఎగురవేశారు. మంగళవారం సాయంత్రం జరిగిన మిగతా 3లో..

## అరుణాచల్ ప్రదేశ్
# మాదే

**నోరుపారేసుకున్న**
**చైనా విదేశాంగ మంత్రి**
**తాము నిబంధనల ప్రకారమే**
**వ్యవహరిస్తున్నామంటూ సమర్థన**
**ఎయిర్ పోర్ట్ ఘటనపై**
**స్పందించిన పొరుగుదేశం**



02



# జీహెచ్ఎంసీ
# భారీగా విస్తీర్ణం

## 27 మున్సిపాలిటీలు విలీనం

**మరింత పెద్దనగరంగా హైదరాబాద్**
**కొత్త డిస్కం ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం**
**యంగ్ ఇండియా స్కూళ్లకు 60 ఎకరాల కేటాయింపు**
**3000 MW సోలార్ పవర్,**
**10,000 MW స్టోరేజ్‌కి గ్రీన్ సిగ్నల్**
**హైదరాబాద్‌లో**
**అండర్‌గ్రౌండ్ కేబుల్ సిస్టమ్‌కు రూ.14,725 కోట్లు**
**తెలంగాణ క్యాబినెట్‌లో కీలక నిర్ణయాలు**

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

నవంబర్ 25, 2025 – ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం సుమారు నాలుగు గంటల పాటు సాగి, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ ఈ నిర్ణయాలను వెల్లడించారు.

**జీహెచ్ఎంసీ భారీ విస్తరణ**

**27 మున్సిపాలిటీలు విలీనం**

రాష్ట్రంలో అతిపెద్ద నగర స్థానిక సంస్థగా జీహెచ్ఎంసీని మరింత బలోపేతం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం 30 కిలోమీటర్ల హైదరాబాద్ మహానగర పరిధిని దాదాపు 7080 కిలోమీటర్ల వరకు విస్తరించేలా పక్కన ఉన్న 27 మున్సిపాలిటీలను మిగతా 3లో..

## శతాబ్దాల గాయాలు
# మానిపోయాయి

**500 ఏండ్ల సంఘర్షణకు పూర్ణ విరామం**
**ధర్మధ్వజం భారత పునర్వికాసానికి చిహ్నం**
**రామభక్తుల సంకల్పం సిద్ధించింది**
**భారత్ డీఎన్ఏలోనే ప్రజాస్వామ్యం**

**అయోధ్యలో ప్రధాని మోదీ ఉద్వేగభరిత ప్రసంగం**

03

## 28 మంది
# నక్సల్స్ సరెండర్

**ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు**
**ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ**
**లొంగిపోయిన వారిలో**
**19 మంది మహిళలు**
**వీరిపై రూ. 89 లక్షల**
**రివార్డు ఉన్నట్లు వెల్లడి**
**'పునమర్గం' కార్యక్రమం**
**సత్ఫలితాలనిస్తున్నాయన్న అధికారులు**
**ఆయుధాలతో సహా**
**పోలీసుల ఎదుట**
**లొంగిపోయిన మావోలు**

02



## విద్యార్థి రణభేరి
# మోగించండి

**విద్యారంగంపై జరుగుతున్న**
**అన్యాయాలను ప్రశ్నించండి**
**విద్యార్థి విభాగం నేతలతో**
**సమావేశమైన కేటీఆర్**
**వచ్చే నెల నుంచి ఆందోళనలు**
**చేపట్టాలని పిలుపు**




**ప్రజాస్వరం, హైదరాబాద్:**

కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు, విద్యా రంగంపై జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్రవ్యాప్తంగా 'విద్యార్థి రణభేరి' మోగించాలని మాజీ మంత్రి, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మిగతా 3లో..

## ఓటమి దిశగా
# టీమ్ఇండియా..

**భారత్ ముందు**
**549 పరుగుల కొండంత లక్ష్యం**
**లక్ష్య ఛేదనలో**
**27 పరుగులకే రెండు వికెట్లు**
**కోల్పోయిన టీమిండియా**
**రెండో ఇన్నింగ్స్‌లోనూ**
**ఓపెనర్లు జైస్వాల్, రాహుల్ విఫలం**

02



# ఐ బొమ్మ రవి ఓవర్ కాన్ఫిడెన్స్

**ప్యూయర్ షిప్ ఆధారంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్**
**రూ.20 కోట్ల దాకా సంపాదన?**
**ఐ బొమ్మ కండిషన్స్ ఓకే చేయగానే రవి చేతికి యూజర్ డేటా**




02

## కాళేశ్వరాన్ని కూడా
# పేల్చే ఉంటారు?

**మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడం వెనుక జిలెటిన్ స్టిక్స్ కుట్ర**
**గుంపుల చెక్ డ్యామ్‌ను పేల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి**
**మాఫియాకు సహకరించిన**
**అధికారులను, పోలీసులను వదిలిపెట్టం**
**కాంగ్రెస్ నేతలు ఉగ్రవాదులను మించిపోయారు**
**మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు**



04

## జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో
# వందేమాతరం వివాదం

**బీజేపీ, ఎంఐఎం సభ్యుల మధ్య ఘర్షణ**
**సభలో వందేమాతరం ఆలపించాలని బీజేపీ డిమాండ్**
**ఒప్పుకున్న మేయర్.. ఎంఐఎం అభ్యంతరంతో రగడ**
**వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో**
**కుర్చీలోంచి లేవని ఎంఐఎం సభ్యులు**



03

www.prajaswaramdaily.com WWW.PRAJASWARAMDAILY.COM

# అరుణాచల్ ప్రదేశ్ మాదే

- నోరుపారేసుకున్న చైనా విదేశాంగ మంత్రి
- తాము నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నామంటూ సమర్థన
- ఎయిర్ పోర్ట్ ఘటనపై స్పందించిన పొరుగుదేశం



ప్రజాస్వరం, షాంఘై:

అరుణాచల్ ప్రదేశ్ పుట్టిన రాష్ట్రం అనే కారణంతో చైనాలోని షాంఘై పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారత మహిళ పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్‌కు తలెత్తిన వేధింపుల ఘటనపై వివాదం పెద్దఎత్తున రేగిన విషయం తెలిసిందే. భారత మహిళ చేసిన తీవ్రమైన ఆరోపణలపై తాజాగా చైనా అధికారికంగా స్పందించింది. భారత పౌరురాలికి ఎటువంటి వేధింపులు, నిర్బంధ చర్యలు చేపట్టలేదని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి *మావో నింగ్* తెలిపారు. మీడియా ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆమె – "సరిహద్దు తనిఖీలు చట్టాలు, నిబంధనలకు అనుగుణంగానే జరిగాయి. ప్రయాణికురాలి హక్కులకు ఎలాంటి భంగం కలగలేదు. ఆమెకు ఎయిర్‌లైన్ సంస్థ భోజనం, విశ్రాంతి కోసం అవసరమైన వసతులు కూడా కల్పించింది" అని పేర్కొన్నారు. అయితే ఇదే సందర్భంలో మరోసారి చైనా తన పాత రాగానే పలికింది. అరుణాచల్ ప్రదేశ్‌కు బదులుగా వారు వాడే పేరు '*జాంగ్నాన్*' తమ భూభాగమేనని మావో నింగ్ పునరుద్ఘాటించారు. సరిహద్దు విషయంలో తమ సాంప్రదాయ వైఖరిని మరోసారి ప్రదర్శించారు.

**ఏం జరిగింది? వాంగ్‌జోమ్ వాంగ్‌డోక్ ఎలా ఇరుక్కొన్నారు?**

నవంబర్ 21న భారత మహిళ *పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్* లండన్ నుంచి జపాన్‌కు ప్రయాణిస్తున్న విమానం చైనాలోని షాంఘైలో ట్రాన్సిట్ కోసం దిగింది. రొట్టీనా తనిఖీలలో భాగంగా ఆమె భారత పాస్‌పోర్ట్ పరిశీలించిన చైనా ఇమిగ్రేషన్ అధికారులు, అందులో '*Arunachal Pradesh*' అని గుర్తించగానే సమస్యలు మొదలయ్యాయని ఆమె ఆరోపించారు. పెమా వాంగ్‌జోమ్ తెలిపిన ప్రకారం "అరుణాచల్ చైనాదే. అందువల్ల మీ పాస్‌పోర్ట్ చెల్లదు" అని ఇమిగ్రేషన్ అధికారులు ఆమెను నిలదీశారని చెప్పారు. కొంతమంది అధికారులు తమను హేళన చేస్తూ "చైనీస్ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేయండి" అంటూ విసురుగా మాట్లాడినట్లు వాంగ్‌డోక్ ఆరోపించారు. విమానాశ్రయంలో ఆహారం కొనడానికి కూడా అనుమతించలేదని, ఆమెను ఒక మూలకు తరలించి గంటలకొద్దీ అడ్డగించినట్లు తెలిపారు. చివరకు భారత దౌత్య సిబ్బంది జోక్యం చేసుకున్న తర్వాతే ఆమెకు మళ్లీ ప్రయాణానికి అనుమతి దొరికిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియాలో పంచుకోవడంతో వివాదం ప్రపంచవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది.

**భారత్ తీవ్ర ఆగ్రహం – స్పష్టమైన హెచ్చరిక**

ఈ ఘటనపై భారత విదేశాంగ శాఖ వెంటనే స్పందించింది. "అరుణాచల్ ప్రదేశ్ ముమ్మాటికీ భారత్‌లో అంతర్భాగమే. ఆ రాష్ట్ర ప్రజలు భారత పాస్‌పోర్ట్‌పై ప్రపంచ దేశాల్లో స్వేచ్ఛగా ప్రయాణించే హక్కు కల్గియున్నారు" అని స్పష్టం చేసింది. భారత ప్రభుత్వం ఈ ఘటన జరిగిన రోజే బీజింగ్‌లోని చైనా అధికారులకు, అలాగే దిల్లీలోని చైనా రాయబార కార్యాలయానికి అధికారిక నిరసన (demarche)ను అందజేసింది. ఇప్పటికే ద్వైపాక్షిక సంబంధాలను సాధారణ స్థితికి తీసుకెళ్లేందుకు ఇరుదేశాలు ప్రయత్నిస్తున్న సమయంలో ఇలాంటి సంఘటనలు "అనవసరమైన ఉద్రిక్తతలు, అడ్డంకులు కలిగించే చర్యలు"* అని భారత్ వ్యాఖ్యానించింది.

**భారత్-చైనా సంబంధాల నేపథ్యంలో ఘటన ప్రాధాన్యం**

లడాక్ విచ్ఛిన్నం తర్వాత ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు ఇంకా పూర్తిగా తగ్గకపోయినా, ఇటీవల పలు దశల్లో సైనిక, దౌత్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అరుణాచల్‌పై చైనా ఈ తరహా వైఖరి ప్రదర్శించడం, భారత పౌరుల పట్ల ఇలాంటి వ్యవహారం పెట్టుకోవడం మళ్లీ సంబంధాలను కఠిన దశలోకి తీసుకెళ్లే ప్రమాదం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

# ఓటమి దిశగా టీమ్‌ఇండియా..

- భారత్ ముందు 549 పరుగుల కొండంత లక్ష్యం
- లక్ష్య ఛేదనలో 27 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన టీమిండియా
- రెండో ఇన్నింగ్స్‌లోనూ ఓపెనర్లు జైస్వాల్, రాహుల్ విఫలం



ప్రజాస్వరం, గౌహతి:

గౌహతి బర్సాపారా క్రికెట్ స్టేడియంలో దక్షిణాఫ్రికా మరోసారి బ్యాటింగ్‌లో తన ఆధిపత్యాన్ని చాటుకుంది. భారత బ్యాట్స్‌మెన్స్ మొత్తం ఇబ్బందులకు గురిచేసిన ఈ పిచ్‌పై దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్స్ ప్రశాంతంగా ఆడుతూ రెండో ఇన్నింగ్స్‌లో 260 పరుగులు చేసి తమ ఆధిక్యాన్ని 548 పరుగులకి చేర్చారు. దీనితో టీమిండియా ముందుకు భారీ లక్ష్యం వచ్చింది. టెస్ట్ చరిత్రలో స్వదేశంలో ఛేజ్ చేయాల్సిన అత్యధిక లక్ష్యం ఇదే కావడం విశేషం.

ఇక నాల్గవ రోజు ప్రారంభంలో భారత్‌కు మంచి ప్రారంభం లభించింది. రవీంద్ర జడేజా రికెల్టన్, ఐడెన్ మార్క్రం వికెట్లు తీసినా.. అయితే వెంటనే మ్యాచ్ దక్షిణాఫ్రికా వైపు జారిపోయింది. వన్ డౌన్‌లో వచ్చిన ట్రిస్టన్ స్టబ్స్ 94 పరుగులు చేయడంతో టీమిండియాకు భారీ లక్ష్యం వచ్చింది. అలాగే టోనీ డి జోర్జి (49), వియాన్ ముల్డర్ (35*) కూడా కీలక పరుగులు జోడించారు. భారత బౌలర్లలో జడేజా నాలుగు వికెట్లు తీసి మెరిపించినప్పటికీ, మిగతా బౌలర్ల నుంచి పెద్దగా సహకారం లభించలేదు.

ఇక 260/5 వద్ద సౌతాఫ్రికా డిక్లేర్ చేసిన తర్వాత.. రోజు ముగిసేంతవరకు భారత్ కేవలం నిలబడితే సరిపోయేది. కానీ మరోసారి భారత బ్యాటింగ్ ప్రభావం చూపించలేకపోయింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (13), కేఎల్ రాహుల్ (6) త్వరగా ఔట్ అవ్వడంతో భారత్ ఇబ్బందుల్లో పడింది. ఇక రోజు ముగిసే సరికి భారత్ 27/2 వద్ద ఉంది. సాయి సుధర్శన్‌తో పాటు నైట్‌హాక్ కుల్దీప్ యాదవ్ క్రీజులో ఉన్నారు. దక్షిణాఫ్రికా బౌలర్స్ మార్కో జాన్సన్, సైమన్ హార్మర్ ఒక్కో వికెట్ తీశారు. దీనితో భారత్ ఐదో రోజు 522 పరుగులు చేజ్ చేయాల్సి ఉంది. ఈ లక్ష్యం సాధ్యం కాకపోతే, ఏడాది లోపలే భారత్ తమ స్వదేశంలో రెండోసారి టెస్ట్ సిరీస్ వైట్‌వాష్‌కు గురవుతుంది.



# సర్పంచ్ ఎన్నికలకు మోగిన నగారా

**మొదటిపేజీ తరువాయి**

షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. లెక్కింపుతో పాటు ఆ రోజే ఫలితాలు ప్రకటిస్తారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులు ఉన్నాయి. వీటికి మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే *రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయింది, తుది జాబితా విడుదలైంది. రాష్ట్రంలో మొత్తం కోటి 66 లక్షల గ్రామీణ ఓటర్లు* ఉన్నారని రాష్ట్ర ఎన్నికల అధికారిణి రాణి కుముదిని వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలు, నియమాలు, రిజర్వేషన్ వివరాలు, దశల వారీ నోటిఫికేషన్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీ నుంచి మొదటి దశ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. 30వ తేదీ నుంచి రెండో దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 3వ తేదీ నుంచి మూడో విడత నామినేషన్ల స్వీకరణ జరుగనుంది.

**ఎన్నికల షెడ్యూల్ వివరాలు**

**మొదటి విడత పోలింగ్: డిసెంబర్ 11**
**రెండో విడత పోలింగ్: డిసెంబర్ 14**
**మూడో విడత పోలింగ్: డిసెంబర్ 17**



**ఎన్నికల కోడ్ అమల్లోకి**

షెడ్యూల్ విడుదలవడంతో మంగళవారం సాయంత్రం నుంచే *రాష్ట్రవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమలులోకి* వచ్చింది. దీని ప్రభావంతో ప్రభుత్వాలు కొత్తపథకాలు ప్రకటించడం, నిధుల మంజూరు వంటి చర్యలు తాత్కాలికంగా నిలిచే అవకాశం ఉంది.

**గ్రామాల్లో ఎన్నికల సందడి**

ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే గ్రామాల్లో రాజకీయ వేడి మొదలైంది. అభ్యర్థుల ప్రణాళికలు, గోత్ర-రాజకీయ లెక్కలు, పార్టీ నాయకుల వ్యూహాలు ముందుకు రావడం ప్రారంభమైంది. గ్రామీణులు కూడా ఈసారి అభివృద్ధి, పారదర్శకత, సేవలను ప్రాతిపదికగా పెట్టుకుని నాయకుల ఎంపిక కోసం చర్చలు మొదలు పెట్టారు.

# ఐ బొమ్మ రవి ఓవర్ కాన్ఫిడెన్స్

- విచారణలో కీలక వివరాలు రాబట్టాం
- వ్యూయర్ షిప్ ఆధారంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్
- రూ.20 కోట్ల దాకా సంపాదన?
- ఐ బొమ్మ కండిషన్స్ ఓకే చేయగానే రవి చేతికి యూజర్ డేటా
- అదనపు సీపీ(క్రైమ్స్) శ్రీనివాస్



ప్రజాస్వరం, హైదరాబాద్:

ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి ఓవర్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నాడని హైదరాబాద్ అదనపు కమిషనర్ (క్రైమ్స్) శ్రీనివాస్ అన్నారు. కస్టడీకి తీసుకుని జరిపిన విచారణలో పలు కీలక వివరాలు తెలుసుకున్నట్టు చెప్పారు. మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడిన సీపీ, ఐ బొమ్మ వెబ్ సైట్‌ను రవి మరో కంపెనీ నుంచి హోస్ట్ చేసినట్టుగా తెలిపారు. డొమైన్‌ను ఎన్‌జల కంపెనీ పేర రిజిస్టర్ చేయించినట్టు తెలిపారు. ఎంసీఏ చదివిన రవికి కంప్యూటర్ పరిజ్ఞానం అధికంగా ఉన్నదని చెప్పారు. దీనిని ఉపయోగించుకుని తేలికగా డబ్బు సంపాదించేందుకే ఐ బొమ్మ, బప్పం వెబ్ సైట్లను ప్రారంభించాడన్నారు.

**సినిమాల కొనుగోలు**

మూవీ రూల్జ్, తమిళ్ ఎంవీ తదితర పైరసీ వెబ్ సైట్ల నుంచి సినిమాలను కొనుగోలు చేసిన రవి, తాను నిర్వహిస్తున్న ఐ బొమ్మ, బప్పం వెబ్ సైట్లలోకి అప్‌లోడ్ చేసేవాడని సీపీ చెప్పారు. అందుబాటులో ఉన్న అధునాతన సాఫ్ట్‌వేర్ సహాయంతో పైరసీ సినిమాలను హెచ్‌డీ క్వాలిటీలోకి మార్చేవాడని తెలిపారు. ఆయా వెబ్ సైట్ల నిర్వాహకులను పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. ఐ బొమ్మ వెబ్ సైట్ విస్తృతంగా జనంలోకి వెళ్లిన నేపథ్యంలో కొంతమంది ఐ బొమ్మ 1, ఐ బొమ్మ 2 ఇలా రకరకాల తోకలు తగిలించి వెబ్ సైట్లను ప్రారంభించారన్నారు. కొందరు సినిమాల సమీక్షలకు ఈ వెబ్ సైట్లను ఉపయోగించుకుంటున్నట్టు చెప్పారు. సమీక్షల వరకు ఉపయోగించుకుంటే నేరమేమీ కాదన్నారు.

**ఈజీ మనీకి అలవాటు పడి..**

రవి కంటెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా సినిమాలను ఐ బొమ్మ, బప్పం వెబ్ సైట్లలో అప్ లోడ్ చేస్తూ వచ్చాడని అన్నారు. దీని వల్ల ఆ వెబ్ సైట్లలోకి వెళ్లి సినిమాలు చూడడం మొదలు పెడితే మధ్యమధ్యలో ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లు ప్రత్యక్షమయ్యేవన్నారు. రవి మాజీ భార్య ఇచ్చిన సమాచారం మేరకే తాము అతడిని అరెస్ట్ చేశామనడం నిజం కాదని క్లారిటీ ఇచ్చారు. భార్యతో విడాకులు తీసుకున్న తరువాత రవి ఒంటరిగానే ఉంటున్నట్టు చెప్పారు. ప్రతీ వారం ఏదో ఒక దేశం తిరుగుతూ వచ్చాడన్నారు. ఈజీ మనీకి అలవాటు పడి ఇదంతా నడిపించినట్టు చెప్పారు. లక్ష డాలర్లు ఖర్చు చేసి కరేబియన్ దీవుల పౌరసత్వాన్ని కొనుక్కున్నాడని తెలిపారు.

**రూ.20 కోట్ల వరకు సంపాదన**

రవి స్నేహితుడు నిఖిల్ ఆయా పైరసీ సినిమాలకు పోస్టర్లు తయారు చేసి ఇచ్చేవాడని దర్యాప్తులో తెలిసిందని శ్రీనివాస్ చెప్పారు. ఈ పని చేసి పెట్టినందుకు అతనికి ప్రతీ నెలా డబ్బు చెల్లిస్తూ వచ్చాడన్నారు. రవి చెల్లెలు అమెరికాలో ఉంటున్నట్టుగా విచారణలో తెలిసిందన్నారు. ఆమెకు ఎన్నిసార్లు డబ్బు పంపించాడు, ఎంత పంపించాడు అనే వివరాలు తెలియదన్నారు. అయితే, పైరసీ ద్వారా రవి రూ.20 కోట్ల వరకు సంపాదించినట్టుగా తెలిసిందన్నారు. మన చట్టాల ప్రకారం ఇక్కడ విదేశీయులు నేరం చేసినా అది శిక్షార్హమేనని తెలిపారు. విదేశాల్లో ఉండి నేరాలు చేసినా మన చట్టాల ప్రకారం అరెస్ట్ చేయవచ్చన్నారు. తాను ఇంటర్ పోల్‌లో కొంతకాలం పని చేసినట్టు చెప్పిన సీపీ, పలు దేశాలతో నేరస్తుల అప్పగింతకు సంబంధించి ద్వైపాక్షిక ఒప్పందాలు ఉన్నాయని వివరించారు.

## అయ్యప్ప మాల ధరించిన ఎస్ఐకి మెమో..
# పోలీసులపై రెచ్చిపోయిన రాజాసింగ్

ప్రజాస్వరం, హైదరాబాద్:

అయ్యప్ప మాల ధరించిన కంచన్ బాగ్ ఎస్ఐ కృష్ణకాంత్‌కు మెమో జారీ అయింది. మాల వేయడం, గడ్డం పెంచడం, పోలీసు బూట్లు లేకుండా దీక్ష చేపట్టడంపై వివరణ ఇవ్వాలని సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాలు జారీ చేశారు. ఇదే సమయంలో పోలీసులకు కీలక సూచనలు చేశారు. మాల వేసుకునే వారు, వేసుకోవాలని నిర్ణయించుకున్న వారు పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. 2 నెలల పాటు సెలవులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే.. ఎస్ఐకి మెమో జారీ చేయడంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సీరియస్ అయ్యారు. పోలీసుల రూల్స్ కేవలం హిందువులకే వర్తిస్తాయా? అని ప్రశ్నించారు. అయ్యప్ప దీక్ష సమయంలోనే పోలీసులకు నియమ నిబంధనలు గుర్తుకు వస్తాయా అని రాజాసింగ్ ప్రశ్నించారు. ముస్లిం పోలీసులకు చాలా ఫ్రీడమ్ ఇచ్చి హిందూ పోలీసులకు ఎందుకు ఇవ్వట్లేదన్నారు. రంజాన్ సమయంలో ఇలాంటి రూల్స్ ఎందుకు పెట్టరు అని ఫైర్ అయ్యారు. చట్టాలు అందరికీ సమానంగా ఉండాలని ఆయన సూచించారు.







# 28 మంది నక్సల్స్ సరెండర్

- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ
- లొంగిపోయిన వారిలో 19 మంది మహిళలు
- వీరిపై రూ. 89 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి
- 'పున మర్గం' కార్యక్రమం సత్ఫలితాలనిస్తున్నాయన్న అధికారులు
- ఆయుధాలతో సహా పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోలు

ప్రజాస్వరం, ఛత్తీస్‌గఢ్ :

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ రేంజ్‌లో మావోయిస్టు ఉద్యమానికి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న 'పున మర్గం'(పునరావాసం నుంచి పునరుజ్జీవనం) కార్యక్రమంలో భాగంగా, మంగళవారం నారాయణ్‌పూర్ జిల్లాలో 28 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 19 మంది మహిళలు ఉండగా, అందరిపైనా కలిపి మొత్తం రూ. 89 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు వీరు ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం, బస్తర్ పోలీసులు, స్థానిక యంత్రాంగం, భద్రతా దళాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, అభివృద్ధి లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన వారిలో మాద్ డివిజన్ డీవీసీఎం, పీఎల్‌జీఏ కంపెనీ నెం. 06 మిలిటరీ సభ్యుడు, ఏరియా కమిటీ సభ్యుడు, టెక్నికల్ టీమ్ సభ్యుడు, మిలిటరీ ప్లాటూన్ సభ్యులు, సప్లై టీమ్ సభ్యులు వంటి పలు స్థాయిలకు చెందిన వారు ఉన్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు ఒక ఎస్ఎల్ఆర్, ఒక ఇన్సాస్, ఒక .303 రైఫిల్‌తో సహా ఆయుధాలను భద్రతా దళాలకు అప్పగించారు. ఈ పరిణామంతో 2025లో ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 287 మంది మావోయిస్టు క్యాడర్లు లొంగిపోయారని నారాయణ్‌పూర్ ఎస్పీ రాబిన్సన్ గుడియా తెలిపారు. గత 50 రోజుల్లోనే బస్తర్ వ్యాప్తంగా 512 మంది మావోయిస్టు క్యాడర్లు హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరారని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పత్తిలింగం పేర్కొన్నారు. మావోయిస్టు అగ్ర నాయకులు దేవ్‌జీ, రామ్‌దర్‌లకు కూడా లొంగిపోవడం తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిష్ఠా మామ్‌గయ్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్ కమాండర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దక్షిణలో "వాసుపల్లి" సేవలకు
# ప్రజల్లో తగ్గని బ్రాండ్ ఇమేజ్

- గురజాపు రవి ఆధ్వర్యంలో వైసీపీలో యువత చేరికలు

ప్రజాస్వరం, విశాఖపట్నం:

ఆసీలమెట్ట కార్యాలయంలో మంగళవారం 38వ వార్డు నుండి పలువురు యువకులు గురజాపు రవి, చాపల నూకరాజు (బుడ్డి) ఆధ్వర్యంలో వైయస్సార్సీపీలో చేరారు. వారినీ పార్టీలోకి ఆహ్వానిస్తూ వాసుపల్లి గణేష్‌కుమార్ కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ మంచి ప్రభుత్వానికి ప్రజల తోడు ఎప్పుడూ ఉంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమం అభివృద్ధి పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ రెట్టింపు పథకాలు నవరత్నాలు పేరుతో ఆశ ఎరవేసిన కూటమి ప్రభుత్వంను గెలిపించుకొని ఇప్పుడు ప్రజలు మోసపోయి బాధపడుతున్నారన్నారు.

చేసిన పొరపాటును సరిదిద్దుకునేందుకు యువత, ప్రజలు వారి ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యల కానీ అభివృద్ధి కానీ పట్టించుకునే నాయకుడే లేరన్నారు. సర్వ మతాలకు పాత పట్టణం నిలయమని, అందరూ కలిసిమెలిసి ఉండే ఈ నియోజకవర్గంలో మత్స్యకారులు, ముస్లిం సోదరులు, క్రైస్తవులు అత్యధికంగా ఉన్నారన్నారు. వారికోసం ఎప్పుడు అండగా ఉంటానని వాసుపల్లి తెలిపారు. గురజాపు రవి మాట్లాడుతూ వాసుపల్లి నాయకత్వాన్ని దూరం చేసుకున్నా ప్రజలు మళ్లీ ఆయనను కోరుకుంటున్నారని తెలిపారు. దక్షణ నియోజకవర్గంలో వాసుపల్లి సేవలు అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థి రణభేరి మోగించండి



మొదటిపేజీ తరువాయి

కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోవడం, గురుకుల విద్యాసంస్థల్లో పెరుగుతున్న సమస్యలు, విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం చూపుతోన్న నిర్లక్ష్యం ఇక భరించలేమని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

మంగళవారం బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలతో ఆయన సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వచ్చే నెల నుంచి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో భారీ స్థాయి ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం ముందుంచేందుకు, అమలు చేయని హామీలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఉద్యమ కార్యక్రమాలను దశలవారీగా నిర్వహించనున్నట్లు చెప్పారు.

సామాజిక మాధ్యమాల వేదికలను సమర్థంగా వినియోగించి కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందుంచాలని విద్యార్థి నాయకులకు కేటీఆర్ సూచించారు. "విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోంది. బీసీ డిక్లరేషన్‌లో చేసిన హామీలు అమలు చేసే వరకు పోరుబాట కొనసాగాలి. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ ప్రభుత్వాన్ని తప్పక ప్రశ్నించాలి" అని ఆయన అన్నారు.

ఇంకా ముందుకు మాట్లాడుతూ— "రూ. 5 లక్షల కోట్ల భారీ కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపింది. రాష్ట్రానికి కీలకమైన ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు తక్కువ ధరకే కేటాయించేందుకు 9,292 ఎకరాల ధారాదత్త పాలసీ తీసుకువచ్చారు. ఈ నిర్ణయం రాష్ట్ర ఆస్తులను దోపిడీ చేస్తున్నట్టు స్పష్టంగా చూపిస్తోంది" అని కేటీఆర్ ఆరోపించారు. విద్యార్థుల హక్కుల కోసం, ప్రజాసంపత్తి పరిరక్షణ కోసం ఈ పోరాటం పెద్ద ఎత్తున కొనసాగుతుందని, బీఆర్ఎస్ నిరసనలతో ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

# జీహెచ్ఎంసీ భారీగా విస్తీర్ణం

మొదటిపేజీ తరువాయి

జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించారు.

**విలీనం కానున్న 27 మున్సిపాలిటీలు:**
పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్. ఈ విలీనంతో హైదరాబాద్ మహానగరం దేశంలోనే అతిపెద్ద మెట్రోపాలిటన్ పరిధిలో ఒకటిగా మారనుంది. మౌలిక సదుపాయాలు, పన్నుల వసూలు, పట్టణాభివృద్ధి ఒకే వ్యవస్థ కిందకు వచ్చి సమన్వయం మెరుగుపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**కొత్త డిస్కమ్ ఏర్పాటు**
విద్యుత్ రంగంలో మరో కీలక నిర్ణయం తీసుకున్న కేబినెట్, రాష్ట్రంలో మూడో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త డిస్కమ్ పరిధిలోకి ఈ క్రింది వినియోగాలు వస్తాయి:

**లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు**
హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు
మిషన్ భగీరథ కనెక్షన్లు వచ్చే 10 సంవత్సరాల్లో విద్యుత్ డిమాండ్ పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త డిస్కమ్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**విద్యుత్ రంగంలో మరిన్ని కీలక నిర్ణయాలు**
3,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని నిర్ణయం. త్వరలోనే టెండర్లు పిలుస్తారు. 2,000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో ప్రైవేటు పెట్టుబడులకు ఆహ్వానం. కొత్త పరిశ్రమలు తమ అవసరాలకు సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు అనుమతి (క్యాప్టివ్ పవర్). ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల కొత్త థర్మల్ ప్లాంట్ నిర్మాణం. పాల్వంచ (మహబూబ్‌నగర్), మక్తల్ ప్రాంతాల్లోనూ కొత్త పవర్ ప్లాంట్ల అవకాశాలను పరిశీలించనున్నారు. హైదరాబాద్ నగరాన్ని మూడు ప్రధాన సర్కిళ్లుగా విభజించి పూర్తి భూగర్భ విద్యుత్ కేబుల్స్ వ్యవస్థ ఏర్పాటు. భూగర్భ విద్యుత్ కేబుల్స్‌తో పాటు టీఫైబర్ (టెలికాం ఫైబర్) కేబుళ్లనూ ఒకేసారి వేయనున్నారు.



**విద్య – క్రీడల రంగంలో నిర్ణయాలు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, పెద్దనల్లవెల్లి గ్రామంలో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్" ఏర్పాటుకు 20 ఎకరాలు కేటాయింపు.
ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు 40 ఎకరాలు కేటాయింపు.
జూబ్లీహిల్స్‌తో పాటు రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (పోలీస్, ఫైర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్) ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్రం నగరాభివృద్ధి, విద్యుత్ స్థిరత్వం, విద్యక్రీడల రంగాల్లో మరింత వేగంగా అడుగులు వేయనుంది. GHMC విస్తరణ, కొత్త డిస్కమ్, పెద్ద ఎత్తున సోలార్‌పంప్డ్ స్టోరేజ్ కొనుగోళ్లు రాష్ట్ర భవిష్యత్తుకు మైలురాళ్లుగా నిలవనున్నాయి.


# అయోధ్య రామాలయంపై ధర్మధ్వజం

మొదటిపేజీ తరువాయి

ఈ ధ్వజారోహణ కార్యక్రమం రామమందిర నిర్మాణం పూర్తయినట్లు ప్రకటన చేసే సంకేతంగా భక్తులు భావిస్తున్నారు. వివాహ పంచమి, సీతారాముల కల్యాణోత్సవం జరిగిన పవిత్ర దినం - మరియు అభిజిత్ ముహూర్తంలో ఈ కార్యక్రమం నిర్వహించడం విశేషం. గతేడాది జనవరి 22న శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగిన రామమందిరంపై ఇప్పుడు ధ్వజారోహణ జరగడం ద్వారా ఆలయం పూర్తి స్థాయిలో ప్రారంభమైనట్లు భావించవచ్చని శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రకటించింది.

**స్వయంగా ఎగురవేసిన ధ్వజం**
ఆలయ శిఖరంపై 42 అడుగుల ఎత్తున ఉన్న పతాక స్తంభంపై ప్రధాని మోదీ ధ్వజాన్ని ఎగురవేశారు. ఈ భారీ కాషాయ జెండా 22 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పు కలిగిన లంబకోణ త్రిభుజాకారంలో ఉంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన పారాచ్యూట్ తయారీ సంస్థ ఈ జెండాను ప్రత్యేకంగా తయారు చేసింది. పారాచ్యూట్ గ్రేడ్ నాణ్యమైన వస్త్రం, పట్టు దారాలతో 25 రోజుల పాటు కుట్టుపని చేసి ఈ ధ్వజాన్ని సిద్ధం చేశారు.

జెండాపై బంగారు దారంతో చేతితో ఎంబ్రాయిడరీ చేసిన సూర్యబింబం, కోవిదార వృక్షం, ఓంకార చిహ్నాలు శ్రీరాముడి తేజస్సు, శౌర్యం, ఐక్యతా సందేశాన్ని ప్రతిబింబిస్తాయి. వాల్మీకి రామాయణంలో కశ్యప మహర్షి మందార, పారిజాత వృక్షాలను కలిపి సృష్టించిన కోవిదార వృక్షం సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా పరిగణించబడుతుంది.





**ప్రముఖుల సమక్షంలో ఘన కార్యక్రమం**
ధ్వజారోహణ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రజేష్ పాఠక్, శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ అధ్యక్షుడు నృపేంద్ర మిశ్రా, జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు ప్రధాని మోదీ గర్భగుడిలో శ్రీరామలల్లాకు ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి ఇచ్చారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో జరిగిన వేదోక్త ధ్వజారోహణ మహోత్సవంలో పాల్గొన్నారు.

**భక్తుల ఉత్సాహం**
దాదాపు 7 వేల మంది భక్తులు ఈ అద్భుత దృశ్యాన్ని ప్రత్యక్షంగా తిలకించారు. లక్షలాది మంది టెలివిజన్, సోషల్ మీడియా ద్వారా ఈ క్షణాన్ని వీక్షించారు. "రామలల్లా మందిరం పూర్తయింది... ఇక రామరాజ్యం ప్రారంభం అయింది" అంటూ భక్తులు ఆనంద ఘోషతో మార్మోగిపోయారు. శ్రీ రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రకటన ప్రకారం, రామమందిరం నిర్మాణం దాదాపు 90 శాతం పూర్తయింది. 2026 మార్చి నాటికి పూర్తి ఆలయ నిర్మాణం ముగిసి, అన్ని గర్భగుడులు ప్రారంభమవుతాయని ట్రస్ట్ తెలిపింది. వివాహ పంచమి సందర్భంగా అయోధ్య నగరమంతా రామనామ సంకీర్తనలు, దీపాలంకరణతో కళకళలాడుతోంది. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో రామభక్తుల్లో నూతన ఉత్సాహం నిండింది.



# రోడ్డుపై ధాన్యం కుప్పలు... ప్రాణాలకు ముప్పు

- రైతులు బాధ్యతగా వ్యవహరించాలి
- వనపర్తి ఎస్పీ సునీత రెడ్డి

**ప్రజాస్వరం, వనపర్తి :**

రోడ్లపై ధాన్యం ఆరబెట్టే ప్రమాదకర పద్ధతిని వెంటనే మానుకోవాలని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి జిల్లా రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ రాత్రివేళలలో రోడ్డుమధ్యలో ఉన్న ధాన్యం కుప్పలు వాహనదారులకు కనబడక తీవ్రమైన ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అమాయక ప్రజల ప్రాణాలు ఇలా రోడ్డుపై ఆగిపోకూడదని పేర్కొన్నారు. "రోడ్లపై ధాన్యం పోసి కళ్లాలుగా మార్చడం నిర్లక్ష్యమే కాదు... ప్రాణాంతకం కూడా... రాత్రివేళల్లో వాహనదారులు ఇవి గుర్తించలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. బావుల దగ్గర, ఇండ్ల వద్ద, పొలాల్లో ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో ధాన్యాన్ని ఆరబెట్టండి. ప్రమాదాల నివారణలో రైతులే మొదటి భాగస్వాములు కావాలి." అని తెలిపారు. రోడ్డుపై ధాన్యం పోసి నల్ల కవర్లు కప్పడం, చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని, ఎవరైనా నిర్లక్ష్యంగా ధాన్యం రోడ్డుపై ఆరబెట్టితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రైతులకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. ప్రజల ప్రాణాలు కాపాడడం అందరి బాధ్యత అని, ఈ చర్యల్లో రైతులు, ప్రజలు సహకరించాలని ఎస్పీ సునీత రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# శతాబ్దాల గాయాలు మానిపోయాయి

- 500 ఏండ్ల సంఘర్షణకు పూర్ణ విరామం
- ధర్మధ్వజం భారత పునర్వికాసానికి చిహ్నం
- రామభక్తుల సంకల్పం సిద్ధించింది
- భారత్ డీఎన్ఏలోనే ప్రజాస్వామ్యం
- అయోధ్యలో ప్రధాని మోదీ ఉద్వేగభరిత ప్రసంగం

**ప్రజాస్వరం, ఉత్తరప్రదేశ్:**

శ్రీరామజన్మభూమి రామమందిర శిఖరంపై ధర్మధ్వజాన్ని ఎగురవేసిన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్వేగభరితంగా మాట్లాడారు. "ఈ రోజు శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి. కోట్లాది రామభక్తుల కల సాకారమైంది. 500 ఏళ్ల సంఘర్షణకు నేడు పూర్ణవిరామం పడింది" అంటూ ఆ ఐతిహాసిక క్షణాన్ని జ్ఞాపకాల్లో నిక్షిప్తం చేశారు. జై శ్రీరామ్ నినాదాల మధ్య ప్రారంభమైన ప్రధాని ప్రసంగం భావోద్వేగాలతో నిండిపోయింది. "రామభక్తుల సంకల్పం సిద్ధించింది. ఈ రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ఈ ధర్మధ్వజం కేవలం ఒక జెండా మాత్రమే కాదు... ఇది భారతీయ సంస్కృతి పునర్జాగరణకు, పునర్వికాసానికి చిహ్నం. సంకల్పానికి సాక్ష్యం, సఫలతకు ప్రతీక. శ్రీరాముడి ఆదర్శాలను ప్రపంచానికి చాటే మహామంత్రం" అని మోదీ అన్నారు.

**"ధర్మధ్వజం దూరంనుంచి చూసినా రామదర్శనం లాంటిదే"**
"ఈ కాషాయ ధ్వజాన్ని ఎవరైనా దూరంనుంచి చూసినా... శ్రీరాముడిని దర్శించిన పుణ్యం కలుగుతుంది. ఈ జెండాపై ఉన్న కోవిదార వృక్షం మన ఇతిహాసాల వైభవానికి, ఐక్యతకు ప్రతీకం. రాముడు కులం చూడడు... జాతి చూడడు... భక్తి మాత్రమే చూస్తాడు. పురుషోత్తముడిగా ఒక సామాన్య వ్యక్తి ఎలా ఎదిగాడో అయోధ్య చరిత్ర చెబుతోంది" అంటూ ప్రధాని రాముడి సార్వత్రికతను గుర్తుచేశారు.

**బానిస మనస్తత్వంపై మోదీ విమర్శ**
"ఇంకా కొందరు బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు కాల్పనిక పాత్ర అని అంటున్నారు. అలాంటి బానిస మనస్తత్వం ఉన్న వారికి భారతీయులు చోటివ్వొద్దు. ప్రతి భారతీయుడి ఇంటా, మనసులోనూ రాముడు నివసిస్తాడు" అని మోదీ ధ్వజెత్తారు.

**ప్రజాస్వామ్యం భారత్ డీఎన్ఏలోనే ఉంది**
"ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలో ఉంది. శతాబ్దాల క్రితమే మనం ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరించాం. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం దానికి నిదర్శనం. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా అవుతుంది" అని ప్రధాని దీర్ఘకాలిక దృష్టిని పంచుకున్నారు.

**"పేదలు, దుఃఖితులు లేని సమాజం కోసమే మన పోరాటం"**
"మనం కలలు కనేది పేదలు, దుఃఖితులు, వంచితులు లేని సమాజం కోసం. రామరాజ్యం అంటే అదే. ఈ ధర్మధ్వజం కర్మ, కర్తవ్యం, ధర్మం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ... ప్రతి భారతీయుడికి స్ఫూర్తిని, ప్రేరణను ఇస్తుంది" అని మోదీ పేర్కొన్నారు. ఈ ప్రసంగం అంతా జై శ్రీరామ్ నినాదాలతో ప్రతిధ్వనించింది. లక్షలాది మంది భక్తులు, దేశవ్యాప్తంగా టీవీ ముందు కూర్చున్న కోట్లాది మంది భారతీయులు ఈ చారిత్రక క్షణానికి సాక్ష్యమయ్యారు. అయోధ్య నుంచి ఆవిర్భవించిన ఈ ధర్మధ్వజం కేవలం ఒక ఆలయ గోపురంపై ఎగిరే జెండా మాత్రమే కాదు... భారత్ యొక్క నూతన ఆత్మవిశ్వాసానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రతీకగా మిగిలిపోనుంది.



# జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో వందేమాతరం వివాదం

- బీజేపీ, ఎంఐఎం సభ్యుల మధ్య ఘర్షణ
- సభలో వందేమాతరం ఆలపించాలని బీజేపీ డిమాండ్
- ఒప్పుకున్న మేయర్.. ఎంఐఎం అభ్యంతరంతో రగడ
- వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో కుర్చీలోంచి లేవని ఎంఐఎం సభ్యులు

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం మంగళవారం ఉద్రిక్తతతో రసాభాసగా మారింది. ప్రారంభం నుంచే బీజేపీ-ఎంఐఎం సభ్యుల మధ్య మాటల యుద్ధం చెలరేగి, ఆ తర్వాత క్షణాల్లోనే వాగ్వాదం తోపులాటలకు దారితీసింది. దాంతో సభాకార్యకలాపాలు కొంతసేపు పూర్తిగా స్థంభించిపోయాయి. వందేమాతరం గీతం రచించి 150 ఏండ్లు అయిన సందర్భంగా కౌన్సిల్‌లో ప్రత్యేకంగా ఆలపించాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కోరడం ఉద్రిక్తతకు ప్రధాన కారణమైంది. మేయర్ విజయలక్ష్మి ఆయన అభ్యర్థనను అంగీకరించడంతో పాటు, తెలంగాణ భావజాలానికి ప్రతీకగా 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని కూడా పాడుదామని సూచించారు. ఈ నిర్ణయాన్ని ఎంఐఎం సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు.





వెంటనే వారి బెంచీలు దద్దరిల్లాయి. దీనిపై బీజేపీ సభ్యులు అభ్యంతరం తెలియజేయడంతో వాతావరణం హోరాహోరీగా మారింది. కొద్ది సేపటికే రెండు పార్టీల సభ్యులు కుర్చీలపైకి ఎక్కి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ నినాదాలు చేయడంతో సభ శబ్దభరితంగా మారింది.

**ఎంఐఎం సభ్యుల నిరసన**
వందేమాతరం గీతం ఆలాపన మొదలయ్యాక కూడా చెత్త బజార్ డివిజన్ కార్పొరేటర్ సోహెల్ సహా మరికొందరు ఎంఐఎం సభ్యులు నిలబడకుండా కూర్చునే నిరసన తెలిపారు. దాంతో బీజేపీ సభ్యులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఇది జాతీయ గౌరవానికి విరుద్ధం" అని వారు సభలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరువైపులా వేగంగా మాటల ఘర్షణ పెరిగింది.

**మార్షల్ ప్రవేశం – మేయర్ ఆగ్రహం**
వివాదం తీవ్రమవుతుండడంతో సభలోకి మార్షల్స్‌ను పిలిపించారు. వారిని చూసిన ఎంఐఎం, బీజేపీ సభ్యులు మరింత ఉద్వేగంతో నినాదాలు చేశారు. ఈ పరిస్థితులపై మేయర్ విజయలక్ష్మి అసహనం వ్యక్తం చేస్తూ, "మనమేమైనా రౌడీలమా? ఇది కౌన్సిల్... ఇలాంటివి అనవసరం. శాంతి భద్రతలు పాటించాలి" అని గట్టిగా ఆదేశించారు. పరిస్థితి అదుపులోనికి రావడంతో ఘర్షణ కొంతసేపుకు దిగమింగింది.

**సమావేశం వాయిదా**
అయితే ఘర్షణల ప్రభావం సభాకార్యకలాపాలపై తీవ్రంగా పడింది. నిరంతర వాగ్వాదం, ఆరోపణలతో సమావేశాన్ని కొనసాగించే అవకాశం లేకపోవడంతో మేయర్ చివరకు GHMC కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయడానికి నిర్ణయించారు. రెండు పార్టీల మధ్య తీవ్ర ఎదురు దాడులతో, నినాదాలతో, నిరసనలతో సాగిన ఈ కౌన్సిల్ సమావేశం ఇటీవల కాలంలో అత్యంత ఉద్రిక్తంగా నమోదైంది.



# ఏకగ్రీవం చేస్తే రూ.10లక్షలు

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో కేంద్ర మంత్రి, భాజపా నేత బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో భాజపా బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఏకగ్రీవం చేస్తే రూ. 10లక్షలు ప్రోత్సాహకంగా నిధులు ఇస్తానని వెల్లడించారు. ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు డబ్బులిచ్చే అంశంలో తాను మాట తప్పనన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పొరపాటు చేస్తే.. ఐదేళ్లు నరకయాతన అనుభవించాల్సి వస్తుందన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా తన వద్ద ఎంపీ లాడ్స్ నిధులు ఉన్నాయని, కేంద్రంతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకొస్తానని బండి సంజయ్ చెప్పారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రూ. 5లక్షలు ఇస్తానని చెప్పి మాట తప్పిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇలాంటి వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఆ పార్టీల మాయలో పడొద్దని, భాజపా బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# కాళేశ్వరాన్ని కూడా పేల్చే ఉంటారు?

- **మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడం వెనుక జిలెటిన్ స్టిక్స్ కుట్ర**
- **గుంపుల చెక్ డ్యామ్‌ను పేల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి**
- **మాఫియాకు సహకరించిన అధికారులను, పోలీసులను వదిలిపెట్టం**
- **కాంగ్రెస్ నేతలు ఉగ్రవాదులను మించిపోయారు**
- **మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు**

**ప్రజాస్వరం, పెద్దపల్లి:**


కాంగ్రెస్ పాలనలో చెరువులు, చెక్ డ్యామ్‌ల విధ్వంసం నిత్యకృత్యంగా మారిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న బ్లాస్టింగ్స్ చూస్తుంటే, మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడం వెనుక కూడా జిలెటిన్ స్టిక్స్ కుట్ర ఉండి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. చెక్ డ్యామ్‌ను పేల్చిన వారిపై చర్యలు తీసుకోకపోతే, వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాఫియాకు సహకరించిన అధికారులను, పోలీసులను వదిలిపెట్టమని హెచ్చరించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే దురుద్దేశంతోనే కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా, పిల్ల కాలువలు తవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కడుపు కొడుతున్నదని మండిపడ్డారు. జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలోని మానేరు వాగులో చెక్ డ్యామ్ పేల్చిన ఘటనా స్థలాన్ని మంగళవారం హరీశ్ రావు పరిశీలించారు.

**ఇసుక మాఫియా ఆధ్వర్యంలోనే..**

జమ్మికుంట, ఓదెల మండలాల మధ్య మానేరు నదిపై రూ.24 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాంను ఇసుక మాఫియా ఆధ్వర్యంలో పేల్చారని మండిపడ్డారు. గతంలో హుస్సేన్ మియా వాగుపై చెక్ డ్యామ్‌ను పేల్చే ప్రయత్నం చేశారన్నారు. నిర్మల్‌లో స్వర్ణ వాగుపై ఉన్న చెక్ డ్యామ్‌ను పేల్చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు మానేరు నదిపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డ్యామ్‌ను పేల్చి వేశారన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యమేలుతున్నదని, భోజన్నపేట, కొత్తపేటలోని రైతులతో పాటు వందల మంది సంతకాలు పెట్టి హుస్సేన్ మియా వాగు కట్టను పేల్చేందుకు చూశారని ఫిర్యాదు చేశారన్నారు. ఇరిగేషన్ ఇంజినీర్లు బాంబ్ బ్లాస్ట్ జరిగింది, జిలెటిన్లు పెట్టి పేల్చారని పోలీసులకు ఫిర్యాదు చేశారని, ఇప్పటి వరకు కనీస చర్యలు లేవని ఆరోపించారు.

**కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి**

"హైదరాబాద్‌లో పేదల ఇల్లులను కూలుస్తారు, ఇక్కడేమో రైతులకు ఉపయోగపడే చెక్ డామ్‌లు కూల్చేస్తారు. కూల్చడం తప్ప కట్టడం మీకు చేతకాదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏదీ చేతకాదు" అని హరీశ్ రావు అన్నారు. నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో చెక్ డామ్‌లను కాంగ్రెస్ నాయకులు, ఇసుక మాఫియా కూలుస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 1200 చెక్ డామ్‌లు నిర్మించిందని గుర్తు చేశారు. అలాగే, 44 వేల చెరువుల పునర్ధరణను చేసిందన్నారు. చెక్ డ్యామ్ దుండగుల పేలుడులో కూలి ఉంటే వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదా కాంట్రాక్టర్ సరిగ్గా నిర్మాణం చేయలేదా, ఈ కట్టను నిర్మించిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి అని సూచించారు. రాష్ట్రంలో చేస్తున్న అన్ని టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



**కాళేశ్వరంపై విషం చిమ్మారు**

ఎన్‌డీఎస్ఏ, విజిలెన్స్, ఘోష్ కమిషన్ అంటూ కాళేశ్వరంపై విషం చిమ్ముతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. రెండేళ్లు అయినా ప్రాజెక్ట్ ఎందుకు మరమ్మతులు చేయడం లేదని ప్రశ్నించారు. యాదాద్రి, సిద్దిపేట, మెదక్, కరీంనగర్, సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాల్లో కొద్దిపాటి ఖర్చుతో పిల్ల కాలువలు తవ్వితే లక్ష ఎకరాలకు నీళ్లు అందుతాయన్నారు. కేసీఆర్‌కు పేరొస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటారని కాళేశ్వరాన్ని పడావు పెట్టారని మండిపడ్డారు. మల్లన్న సాగర్‌లో 25 టీఎంసీలు, కొండపోచమ్మలో 10 టీఎంసీలు, అన్నపూర్ణలో మూడున్నర టీఎంసీలు, రంగనాయక సాగర్‌లో 3 టీఎంసీల నీరు ఉన్నదని వివరించారు. కొంత ఖర్చుతోనే కాలువలు తవ్వితే లక్షల ఎకరాల్లో పంటలు పండుతాయన్నారు. తాజా బ్లాస్టింగ్ చూస్తుంటే మేడిగడ్డ దగ్గర కూడా జిలెటిన్లు పెట్టి బ్లాస్ట్ చేశారేమో అనే అనుమానాలు వస్తున్నాయన్నారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేసిందని గుర్తు చేశారు. మేడిగడ్డ దగ్గర కూడా జిలెటిన్స్ పెట్టి పేల్చినట్టు ఇంజినీర్లు కంప్లైంట్ ఇచ్చారని, పెద్దపల్లిలో జిలెటిన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు దొరికారన్నారు. వాటాల కోసం తప్ప రైతుల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించడం లేదని మండిపడ్డారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తామని, చెక్ డామ్‌లు పేల్చివేతపై బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హరీశ్ రావు స్పష్టం చేశారు.



## ఎంపీ వద్దిరాజు యువతకు పిలుపు

**ఖమ్మం,నవంబర్ 25 (ప్రజాస్వరం):**

మనది యువ భారత్ అని,యువత జనాభానే దేశంలో అత్యధికంగా ఉన్నదని ,యువశక్తి అపారంగా నెలకొని ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ప్రపంచంలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్న దేశాలలో భారత్ ఒకటని,వీరి శక్తియుక్తులు సద్వినియోగం చేసుకుంటే మనం మరింత గొప్పగా అభివృద్ధి చెందుతామన్నారు.స్వర్గీయ మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతోత్సవాల సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన "ఏక్ భారత్‌ఆత్మనిర్భర్ భారత్"పేరిట ఖమ్మంలో మంగళవారం ఏర్పాటు చేసిన"యూనిటీ రన్"కు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలదండ వేసి,పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన గావించి పచ్చజెండా ఊపి "యూనిటీ రన్" ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఉక్కుమనిషిగా పేరొందిన దేశ ప్రప్రథమ ఉప ప్రధాని సర్దార్ పటేల్ 150వ జయంతోత్సవాలను పురస్కరించుకుని దేశభక్తిని మరింత పెంపొందించే ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.విద్యార్థులు,యువత తమ విలువైన సమయాన్ని ఏ మాత్రం వృధా చేయకుండా చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని హితవు పలికారు. జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు క్రీడల్లో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు.లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్షతో ముందుకు సాగితే మనిషి ఏదైనా సాధించవచ్చని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఒలంపిక్స్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించే ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అంకితభావంతో ముందుకు సాగాలని,అందుకు తన సహాయం, ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని యువతకు ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ ,ప్రముఖ బీజేపీ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి,మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తదితర ప్రముఖులు జాతీయ జెండాలు చేతబట్టి ముందుకు సాగారు.ఈ సందర్భంగా బాలబాలికలు భారీ జాతీయ జెండాను చేబూని దేశభక్తి గీతాలు ఆలపించారు, నృత్యం చేశారు, వివిధ పాఠశాలలు,కాలేజీలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వాహకులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## టీడీపీ మహిళ నాయకులు అనంతలక్ష్మిని సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలి.

- **సమాజవాద పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురవయ్య యాదవ్**

**విశాఖపట్నం,నవంబర్ 25(ప్రజాస్వరం):**

టీడీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మిని పార్టీ నుండి సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలని సమాజవాద పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోలా గురవయ్య యాదవ్ కోరారు. మంగళవారం బాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసింది మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 2న గాజువాకలో అనంతలక్ష్మి, కొత్తూరు నరేంద్రను చెప్పుతో కొట్టిందని, దీనిపై గాజువాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఎఫ్ ఐ ఆర్ కట్టడం జరిగిందన్నారు. అయితే నేటి వరకు ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఈ నెల 21న అనంతలక్ష్మి మీద కోర్టు అరెస్టు వారెంట్ విడుదల చేసిన పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆమెపై ఇప్పటి వరకు 12 ఎఫ్ ఐ ఆర్ లు ఉన్నాయని ఆయన చూపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, డిజిపి, సీపీలకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగమా లేక రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతున్నారా అని ప్రశ్నించారు. అసలు పోలీస్ శాఖ ఆమెని ఎందుకు అరెస్టు చేయడం లేదని మండిపడ్డారు. బాధితుడు కొత్తూరు నరేంద్ర మాట్లాడుతూ తమపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని తెలిపారు. అనంతలక్ష్మి తనను చెవిపై కొట్టేటప్పుడు ఆ భాగం దెబ్బతిందని, తనపై దాడి చేసిన సంఘటనను సీసీ ఫుటేజీ ఆధారాలతో ఫిర్యాదు చేయడంతో కేసు కట్టారని, అరెస్టు చేయమని కోర్టు ఆర్డర్ ఇచ్చిన ఎందుకు అరెస్ట్ చేయడం లేదని అడిగారు. అధికార పార్టీ మహిళా అధ్యక్షురాలు అయితే పోలీసులు చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు. అనంతలక్ష్మి గాజువాక పోలీస్ స్టేషన్లో సెటిల్మెంట్లు చేస్తూ ఉంటారని ఆరోపించారు. ఆమె ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కు వస్తూ ఉంటారని కోర్టు అరెస్ట్ వాలంటీ ఇచ్చిన ఎందుకు అరెస్ట్ చేయడం లేదో అర్థం కావడం లేదన్నారు.ఓకే కమ్యూనిటీ అని స్థానిక టిడిపి ఎమ్మెల్యే కూడా పట్టించుకోవడం లేదన్నారు.




## వరి ధాన్యము కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యం

- **మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి**

**వనపర్తి,నవంబర్ 25 (ప్రజాస్వరం):**

రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి విమర్శించారు . మంగళవారం బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆర్. అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో గోపాల్ పేట మండలంలోని బుద్ధారం,చాకలిపల్లి, రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ... "ప్రభుత్వం పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తూ— 'రైతుల కోసం వందలాది కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం' అని చెప్పుకుంటోంది. కానీ క్షేత్రస్థాయికి రాగానే పరిస్థితి దయనీయంగా కనిపిస్తోంది. బుద్ధారం కేంద్రంలో దొడ్డువడ్లు తెచ్చిన రైతులు 40 రోజులుగా కాంటా కోసం తపన పడటం అమానుషం" అని మండిపడ్డారు. "రైతులకు కనీసం తాగునీరు, టెంట్, నీడ వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా కల్పించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇది వాళ్ల ప్రజా పాలనకు అద్దం పడుతున్నదని" ఆయన వ్యాఖ్యానించారు. కాంటా వేయాలంటే సిబ్బందికి రైతులే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని, రవాణా కోసం లారీలు అందుబాటులో లేవని, రైస్ మిల్లర్ల నిర్లక్ష్యం కారణంగానే పరిస్థితి ఇంత దారుణంగా మారిందన్నారు. "కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే కాంటా చేసి రవాణా చేసేలా కలెక్టర్, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యేలు తక్షణ చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో బీజేపీ రైతులతో కలిసి ఘాటైన ఆందోళనలు చేపడుతుంది" అని లోకనాథ్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు,జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాకాసి అరవింద్ రెడ్డి,నాయకులు కృష్ణ,జమ్ములు, శ్రీశైలం,పరశురాము తదితరులు పాల్గొన్నారు.



## 7 న ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వన సమారాధన

- **మధురవాడ జాతరలో నిర్వహణ**
- **ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక కార్యక్రమాలు**
- **మహిళలకు చీరలు పంపిణీ పిల్లలకు ప్రత్యేక బహుమతులు**
- **కనువిందు చేయనున్న సాంస్కృతిక కార్యక్రమాలు**
- **జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల**

**అక్కయ్యపాలెం,నవంబర్ 25(ప్రజాస్వరం):**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ బ్రాడ్ కాస్ట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో డిసెంబర్ 7న వర్కింగ్ జర్నలిస్టుల వన సమారాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ లు తెలిపారు.మంగళవారం ఇక్కడ అక్కయ్యపాలెం జంక్షన్ లోని ఒక ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన యూనియన్ ల కార్యవర్గ సమావేశంలో వన సమారాధన తో పాటు పలు అంశాలపై సభ్యులంతా చర్చించారు.ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు,నారాయణ లు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల కోసం వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మధురవాడ జాతరలో 7 న ఉదయం 9 గంటల నుంచి అల్పాహారం ప్రారంభమవుతుందన్నారు .ఆ తర్వాత కనువిందు చేయనున్న సాంస్కృతి కార్యక్రమాలు,అతిథులు ప్రసంగాలు,మహిళలకు చీరలు పంపిణీ,పిల్లలకు బహుమతులు ఇలా అనే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశామన్నారు.ఆ రోజు జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ప్రత్యేకంగా బస్సు సదుపాయం కల్పించామన్నారు.కావున ఈ వన సమారాధనలో జర్నలిస్టులు ,వారి కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని వీరు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ వంతు పాటు పడుతూనే మరోవైపు ఉగాది,దసరా,దీపావళి వంటి పండుగలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ సాంబశివరావు,బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇ.ఈశ్వరరావు,కార్యదర్శి మదన్,స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ ఆయా యూనియన్లో కార్యవర్గ ప్రతినిధులు ప్రసాద్, కిషోర్, కామన్న.. కె.వి శర్మ కృష్ణమూర్తినాయుడు ,, పక్కి వేణు గోపాల్, పిల్లా నగేష్ బాబు,రాజశేఖర్,కామన్న పి.నాగేశ్వరరావు తదితరులంతా పాల్గొన్నారు.



## మహిళలే పథకాల కేంద్రబిందువు: పట్నం మహేందర్ రెడ్డి

**కాప్రా,నవంబర్ 25(ప్రజాస్వరం):**

మేడ్చల్ నియోజకవర్గంలో 3,120 మహిళా సంఘాలకు రూ.2.33 కోట్లు వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. శామీర్‌పేట్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మహిళల ఆర్థిక అభివృద్ధికి ఈ రుణాలు బలమవుతాయని చెప్పారు. విద్యతో కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మహిళా అభివృద్ధికే ప్రతి ప్రభుత్వ పథకం కేంద్రబిందువని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.




## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా పొట్నూరు వెంకట కృష్ణారావు

**విశాఖపట్నం,నవంబర్ 25(ప్రజాస్వరం):**

విశాఖపట్నం సోమవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలను చేపట్టిన జిల్లా మోర్చా అధ్యక్షులకు బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎం.ఎం.ఎన్. పరశు రామ రాజు నియామక పత్రాలను అందజేశారు.బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా నాదెళ్ల జ్యోతి, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా రోణంకి విజయ చంద్రుడు, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా షేక్ నూర్ భాషా షరీఫ్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా పొట్నూరు వెంకట కృష్ణారావు నియామక పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా అధ్యక్షులు పొట్నూరు వెంకట కృష్ణారావు మాట్లాడుతూ తాము భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నన్ను ఎంపిక చేసిన మరియు పార్టీ నన్ను గుర్తించినందుకు భారతీయ జనతా పార్టీ అధినాయకత్వానికి హృదయపూర్వకంగా ధన్యవాదములు ఈ ప్రయాణంలో మద్దతు, ప్రోత్సాహం అందించిన జిల్లా అధ్యక్షులు పరుశురామరాజు కి, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి,రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి కి,మా నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కి నా ప్రత్యేక కృతజ్ఞతలు మరియు హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు,దాడి పురుషోత్తం రమేష్, బీజేపీ జిల్లా కార్యదర్శి లెంక శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్ దొంగతనం కేసు చేధించిన మెదక్ పోలీసులు




- అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పనే ఇది
- 10 లక్షల విలువ చేసే వస్తువుల స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ శ్రీనివాస రావు

**మెదక్ నవంబర్ 25 (ప్రజా స్వరం) :**

రామాయంపేట రైస్ మిల్లు దొంగతనం అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పనే అని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు. మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామాయంపేట పోలీసులు ఇటీవల దొంగల ధర్మారం గ్రామంలోని మహేశ్వరి బిన్నిరైస్ మిల్లో జరిగిన దొంగతనం కేసును వేగంగా చేధించి, మొత్తం 6 మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన పనిముట్లు, ఒక గూడ్స్ కోరియర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ నెల 18 న రాత్రి రైస్ మిల్ షట్టర్ తాళం పగలగొట్టి గుర్తు తెలియని దొంగలు కాపర్ వైర్లు, మోటార్లు, బ్యాటరీలు, ఎర్తింగ్ ప్లేట్లు తదితర విలువైన సామాగ్రిని 25 వేల విలువ ఉన్న వస్తువులను దొంగిలించినట్లు ఫిర్యాదు నమోదైందని అన్నారు. రామాయంపేట ఎస్ఐ బాలరాజు దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి ఆధారాలను సేకరించినట్లు తెలిపారు. ఈ నెల 24 న సాయంత్రం రామాయంపేట-దొంగల ధర్మారం X రోడ్డుపై వాహన తనిఖీల్లో గూడ్స్ వాహనంలో అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న 6 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, వారిని విచారించగా రామాయంపేట కేసు సహా చేగుంట, మెదక్, తూప్రాన్, మనోహరాబాద్, శివంపేట, గౌరారం ప్రాంతాల్లో మొత్తం 8 దొంగతనాలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నాట్లు తెలిపారు. దొంగిలించిన వస్తువులను మెడ్చల్‌లోని ఒక స్క్రాప్ షాప్‌కు విక్రయించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మరో 3 గురు నిందితుల కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయని అన్నారు. నిందితుల నుండి గూడ్స్ వాహనం, కట్టింగ్ మెషీన్లు, రంచీలు, ఇనుము రాడ్లు, స్క్రూ డ్రైవర్లు, సుమారు 2 కిలోల కాపర్ వైర్లు, 610/ నగదు, 6 మొబైల్ ఫోన్లు వీటి విలువ సుమారు 10 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కేసును వేగంగా చేధించినందుకు కృషి చేసిన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్ఐ, బాలరాజు, కానిస్టేబుల్లను నాగ బుషణం, బాస్కర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# దీక్షా దివాస్‌ను విజయవంతం చేయాలి

- పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరు కావాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్
- మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి

**రామాయంపేట, ( ప్రజాస్వరం ) :**

ఈ నెల 29న నిర్వహించనున్న దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మాదేవేందర్ రెడ్డి పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, నియోజవర్గ ఇంచార్జి కంఠారెడ్డి. తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ళ. మల్లికార్జున్ గౌడ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి ,జిల్లా ముఖ్య నేతలతో సన్నాహక సమావేశ నిర్వహించారు. దీక్ష దివస్ రోజు నిర్వహించే కార్యక్రమాల గురించి నాయకులతో కలసి చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అన్నారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరైందన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్రం మెడలు వంచిందన్నారు.ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.అందుకే ఆరోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అన్నారు. దీక్ష దివస్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. దీక్ష దివస్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు జిల్లాలోని మాజీ చైర్మన్ లు , జెడ్పిటిసిలు,ఎంపీపీలు ,మున్సిపల్ కౌన్సిలర్ లు, మండలాల నాయకులు,మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, సభ్యులు కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా పెద్ద ఎత్తున హాజరుకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మెదక్ పిఎసిఎస్, చైర్మన్ రెడ్డి,పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మెదక్, హవేలీఘనపూర్,శంకరంపేటఆర్ పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి పట్లోరి. రాజు,గంగుల.విష్ణువర్ధన్ రెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్లు విశ్వం, భీమరి. కిషోర్,ఆర్కే శ్రీనివాస్,మాయ.మల్లేశం,నార్సింగ్ మాజీ వైస్ ఎంపీపీ. సుజాత శంకర్,జిల్లాలోని మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.




# యువకుడి ఆత్మహత్య

**మెదక్ నవంబర్ 25 (ప్రజా స్వరం)**

కుటుంబ కలహంలో యువకుడు స్కూల్ ఆవరణలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం లో చోటు చేసుకుంది. కొత్తపల్లి గ్రామానికి చెందిన గడ్డ మీది ఉమా మహేశ్వర్ (23) బాచారం నుండి దీపిక ను వివాహం చేసుకున్నాడు. సోమవారం ఇంటి వద్ద కూటింబీకుల మధ్య గొడవ తలెత్తిందని సమాచారం. దీంతో మనస్థాపం చెందిన ఉమహేశ్వర్ స్థానిక పాఠశాలలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



యువకుడి ఆత్మహత్యకు సంబందించిన పూర్తి వివరాలు తీయాల్సి ఉంది.




# అసత్య ఆరోపణలు సరికాదు

**తూప్రాన్, నవంబర్ 25, ప్రజాస్వరం :**

ప్రజా ప్రయోజనాల కోసం అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రజల వినియోగం కోసం రహదారి నిర్మాణం చేస్తే నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని తూప్రాన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ తూప్రాన్ పట్టణంలోని 6 వ వార్డులో 447 సర్వే నెంబర్ లో ఉన్న కట్ట స్థానం లో ప్రజల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం చేపట్టిన తీరు పై పలువురు అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేయడం పై ఆయన ఖండించారు.అన్ని అనుమతులతోని రోడ్డు ఏర్పాటు చేశామన్నారు.కానీ కొందరు తన పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పేరును అనవసరంగా బద్నాం చేస్తున్నారన్నారు. నేను ఎక్కడ కూడా ప్రజలకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేయలేదన్నారు. ప్రజా ప్రయోజనాల కోసమే అభివృద్ధి పనుల్లో భాగంగా పట్టణం లోని అవుసుల వాని కుంటలో వాకింగ్ ట్రాక్,వాటర్ ట్యాంకు, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు కోసం గతం లోనే ప్రతిపాదనలు చేసినట్లు ఆధారాలతో సహా వెల్లడించారు.మాజీ కౌన్సిలర్ రవీందర్ గుప్త మాట్లాడుతూ నర్సారెడ్డి పై వ్యక్తిగతంగా తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.ప్రజల అభ్యున్నతి కోసం ప్రజల సమస్యల కోసమే తాము పనిచేస్తున్నామన్నారు. ఆయన వెంట పలువురు కాలనీ వాసులు తదితరులున్నారు.

# మహిళా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం





- పట్నం మహేందర్ రెడ్డి
- మేడ్చల్ లో వడ్డీ లేని రుణాల పంపిణీలో మహేందర్ రెడ్డి

**మేడ్చల్ / శామీర్ పేట (ప్రజా స్వరం) :**

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శామీర్ పేట మండలం అలియాబాద్ లో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది.మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన 3120 మహిళా సంఘాల సభ్యులకు రూ. 2 కోట్ల 33 లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ మను చౌదరి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజేయ లక్ష్మి, మహిళా సంఘాల సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం లో గత 24 నెలలుగా రెండు కోట్ల 53 లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేశారని తెలిపారు. మహిళలు విద్యావంతులైతే తమ పిల్లలను తీర్చిదిద్దుకుంటారని అందుకోసం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రపంచంలోనే దేశ అధ్యక్షులు, పలు కంపెనీల సీఈవోలుగా మహిళలు ఉన్నారు. మహిళలతోనే కుటుంబాలు సమాజాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళలు తమ ఉత్పత్తులకు పదును పెట్టి ప్రపంచ మార్కెట్లతో పోటీపడాలని జిల్లా కలెక్టర్ మనో చౌదరి అన్నారు. మహిళలు విద్యావంతులై అభివృద్ధి చెందుతూనే ఆ సమాజం ఆ దేశం ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఇంటి పనులు వంట పనులు వీటికి తోడు అభివృద్ధి కోసం అయినా ఆర్థిక వ్యవహారాలలో మహిళలు ముందుకు రావాలని మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మహేష్ గౌడ్, ముజబుద్దీన్, ఆర్డీఓ, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జేఎన్‌టీయూ విద్యార్థులపై లాఠీ ఛార్జ్

- ఖండించిన రైతుకూలీ సంఘం

**దౌల్తాబాద్, నవంబర్ 25( ప్రజా స్వరం):**

ఢిల్లీలో జేఎన్‌టీయూ విద్యార్థులపై పోలీసుల లాఠీ ఛార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం తెలిపారు. కామ్రేడ్ మాడివి హిడ్మా నకిలీ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనపై దాడి చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. కేంద్రం రాజ్యాంగంలోని జీవించే హక్కును తొక్కేస్తోందని విమర్శించారు. ఆదివాసుల కోసం ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థులపై దాడి చేయడం మానవత్వానికి వీరధికారం అని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న మోడీ-అమిత్ షాలను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలనలో మహిళలకు గౌరవం లేదని, మహిళా విద్యార్థులను వీధుల్లో ఈడ్చి వేయడం వారి సంస్కృతిని చూపించిందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాల ద్వారా బీజేపీకి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మారేడుమిల్లి, రంపచోడవరం ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని రైతుకూలీ సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు బోనాల స్వామి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ద్రోహి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం సమిష్టిగా కృషి చెయ్యాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి

**రామాయంపేట, ( ప్రజాస్వరం ) :**




బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని బీసీలకు వివరించాలని పార్టీ శ్రేణులకు మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠ రెడ్డి.తిరుపతిరెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ళ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, పార్టీ నాయకులతో కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ 42% చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ఈ రిజర్వేషన్ ప్రక్రియలో 20% కూడా సరైన పద్ధతిలో జరగలేదన్నారు. కామారెడ్డి డిక్లేషన్ మీటింగ్లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు రిజర్వేషన్ ప్రక్రియలో ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇబ్బంది చేసి తీవ్రమైన అన్యాయం చేసిందని ఆరోపించారు.ఈ రిజర్వేషన్ ఏ రకంగా చేశారు ,ఏ కమిషన్ ద్వారా చేసారని వివరాలు బయట పెట్టాలన్నారు. కమిషన్ ఇచ్చిన రిపోర్టును ఎందుకు బయట పెట్టలేరని ప్రశ్నించారు. రిజర్వేషన్ ప్రక్రియ చేసిన వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. నిన్న వచ్చిన రిజర్వేషన్ సరైన పద్ధతిలో చేయలేరన్నారు. చేగుంట మండలం వల్లభాపూర్ గ్రామంలో ఒక బీసీ వార్డ్ మెంబర్ కూడా రిజర్వేషన్ రాలేదు అన్నారు. అదేవిధంగా శంకరంపేట్ మండలం రుద్రారం గ్రామంలో ఒక బీసీకి కూడా రిజర్వేషన్ వార్డ్ మెంబర్ రాలేదన్నారు. పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఒక ఎస్సీ రిజర్వేషన్ వచ్చిందన్నారు , అదేవిధంగా కొత్త లింగాయపల్లి గ్రామంలో ఒక ఎస్సీ రిజర్వేషన్ మాత్రమే వచ్చింది, నర్సింగ్ మండలం జప్తిశివనూర్ గ్రామంలో ఒక బీసీ రిజర్వేషన్ వచ్చింది. ఈ రిజర్వేషన్ ప్రక్రియలో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఆరోపణలు చేశారు. రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా అన్ని గ్రామాలలో సరైన పద్ధతిలో రిజర్వేషన్ జరగలేదు. ఏదో ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లు డిక్లర్ చేశారు. ప్రజలపై సిద్ధ శుద్ధి లేని ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఎస్సీ బీసీ ఎస్టీ తీవ్రమైన అన్యాయం చేసి ఏదో ఎన్నికలు పెడుతున్నామంటే పెడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతీ నాయకుడిపైనా ఉందని, ప్రతీ గ్రామంలో నాయకులు తదుపరి కార్యాచరణపై సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచనలిచ్చారు.ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో రేవంత్ ప్రభుత్వం అన్ని విధాలా వైఫల్యం చెందిందని విమర్శించారు.ఈ మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు విశ్వం ఆర్కే శ్రీనివాస్ భీమరి కిషోర్,మాయ. మల్లేశం, మెదక్ మాజీ ఎంపీపీ కిష్టయ్య, మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట్ ఆర్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ,పట్లోరి. రాజు, విష్ణువర్ధన్ రెడ్డి,పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాళం పగలగొట్టి ఇంట్లో చోరీ


**తూప్రాన్, నవంబర్ 25 (ప్రజాస్వరం) :**

ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లో చోరీ చేసిన సంఘటన ఏ జిల్లా తూప్రాన్ పట్టణంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపి వివరాల మేరకు తూప్రాన్ పట్టణానికి చెందిన ఫిరోజ్ పాషా పైన గదికి తాళం వేసి కింద కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రి నిద్రించాడు. గుర్తుతెలియని దుండగులు పక్క బిల్డింగ్ నుంచి చొరబడి వీరి ఇంట్లో పైన గది తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న 6 తులాల బంగారం,25 తులాల వెండి,25 వేల నగదు తో పాటు 2 ఇంపోర్టెడ్ గడియారాలు దొంగిలించారు అన్నారు. ఉదయం గదిలోకి వెళ్లి చూసేసరికి బీరువా తాళపు తెరిచి ఉండడంతో కుటుంబ సభ్యులు తూప్రాన్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తూప్రాన్ ఎస్సై శివానందం చోరీ జరిగిన తీరును పరిశీలించి క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తున్నామన్నారు.



# మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ముందుకు

- మహిళలని కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇది ప్రజా ప్రభుత్వం మహిళల, రైతుల పక్షపాతి
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు




**మెదక్ / చిన్నశంకరంపేట, నవంబర్ 25 (ప్రజా స్వరం) :**

మహిళా సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, అదనపు కలెక్టర్ నగేష్ తో హాజరయ్యారు.మెదక్ జిల్లాకు సంబంధించి 30 కోట్ల రూపాయలు నియోజకవర్గానికి సంబంధించి రెండు కోట్ల 88 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. చిన్న శంకరంపేట మండలంలోని కోరిపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరో సారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నదనీ అన్నారు. ప్రభుత్వం








# ఘట్‌కేసర్ లో హడలెత్తించిన భారీ కొండచిలువ...

- **మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో భారీ కొండచిలువ కలకలం**
- **చిన్న చెరువు సమీపంలో పాము సంచారం**
- **నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో పాము కనిపించడంతో ఆందోళన**
- **వెంటనే బంధించి జూకు తరలించాలని అధికారులకు విజ్ఞప్తి**

**ఘట్‌కేసర్ నవంబర్ 25(ప్రజాస్వరం):**

మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో భారీ కొండచిలువ సంచారం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. పట్టణంలోని చిన్న చెరువు సమీపంలో ఓ భారీ కొండచిలువ కనిపించడంతో జనం హడలిపోయారు. నిత్యం ప్రజలు, వాహనాలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఇంత పెద్ద పాము కనిపించడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సమీపంలోని పొదల నుంచి ఇది జనావాసాల్లోకి వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. ఈ కొండచిలువ వల్ల ఎవరికైనా ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు స్థానికులు తెలిపారు. అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, కొండచిలువను సురక్షితంగా బంధించి, జూపార్కుకు తరలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# చేతులు తడిపితేనే ఫైల్ ముందుకు..

- **అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు..**
- **రంగారెడ్డి జిల్లా నుంచి ప్రతినెల కోట్లాది రూపాయలు...**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25(ప్రజాస్వరం):**

రంగారెడ్డి జిల్లాలోని సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. ఈ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిపై ఓ వైపు ఏసీబీ అధికారులు దాడులు జరుపుతున్నా అధికారుల తీరు మాత్రం మారడం లేదు. ఇప్పటికే జిల్లాలోని శంకర్‌పల్లి, వనస్థలిపురం, గండిపేట, సరూర్‌నగర్ వంటి రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు దాడులు జరిపి అధికారులపై వేటు వేశారు. ఈ కార్యాలయాల్లో డాక్యుమెంట్‌కో ఓ రేట్‌ను ఫిక్స్ చేసి మరీ వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కొందరు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు డాక్యుమెంట్ రైటర్లతో కుమ్మక్కై అక్రమ వ్యాపారానికి తెరలేపుతున్నారు. దళారులను అడ్డం పెట్టుకుని అధికారులు సాగిస్తున్న అవినీతి దందా రోజురోజుకూ పెరుగుతున్నది. జిల్లాలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో ప్లాట్ల క్రయవిక్రయాలు కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. కాగా, జిల్లా లో 17 వరకు సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలున్నాయి. గండిపేట, శంకర్‌పల్లి, చేవెళ్ల, సరూర్‌నగర్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, శం షాబాద్, అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట, షాద్‌నగర్, వనస్థలిపురం వంటి కార్యాలయాల నుంచి ప్రతినెలా కోట్లాది రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వస్తున్నది. ఈ కార్యాలయాల్లో కొందరు అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి లంచం ఇస్తే ఎలాంటి భూములనైనా రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. నిషేధిత జాబితాలో ఉన్న భూములతోపాటు కోర్టు కేసుల్లో ఉన్న భూములనూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు పలువురు స్థానికులు పేర్కొంటున్నారు. నగర శివారులోని వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, శంషాబాద్ వంటి కార్యాలయాల్లో పార్కు స్థలాలు, ప్రభుత్వ భూములను కూడా యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. ఇటీవల వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్ పార్కుస్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడంతో అధికారులు ఆయనపై వేటువేశారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి..**

రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రతి సంవత్సరం అధికంగా ఆదాయం రంగారెడ్డి జిల్లా నుంచే వస్తున్నది. ప్రతి ఏటా జిల్లా నుంచి సుమారు రూ. 3,000 కోట్ల వరకు వస్తున్నట్లు సమాచారం.



కాగా, అధికారులు చేస్తున్న జిమ్మిక్కులతో ఆదాయానికి భారీగా గండి పడుతున్నది.

**వేటు వేస్తున్నా.. ఆగని తీరు..**

జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిపై ఇటీవల ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే శంకర్‌పల్లి, వనస్థలిపురం, గండిపేట, సరూర్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్లపై వేటు వేశారు. అయినా ఆ కార్యాలయాల్లో లంచాలు తీసుకోవడం మాత్రం ఆగడంలేదు. చేతులు తడపనిదే పనులు జరగని పరిస్థితి నెలకొన్నది.

**రియల్‌ఎస్టేట్ వ్యాపారుల కనుసన్నుల్లోనే రిజిస్ట్రార్లు..!**

జిల్లాలోని పలు రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, డాక్యు మెంట్ రైటర్ల కనుసన్నుల్లో నడుస్తున్నాయి. వీరు ప్రతి ఫైల్‌కు ఇంత మొత్తామని ఫిక్స్ చేసి మరీ వసూలు చేసి అధికారులకు ఇస్తూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న ఆరో పణలున్నాయి. సామాన్యులు కార్యాలయాలకెళ్తే పలు కొర్రీలు పెట్టి రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తున్నారని.. అదే డాక్యుమెంట్ రైటర్లు, రియల్‌ఎస్టేట్ వ్యాపారుల ద్వారా వెళ్తే పనులు త్వరగా జరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తూప్రాన్‌లో అవుసులకుంట కట్ట నేలమట్టం

- **అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని బీజేపీ డిమాండ్.**

**మెదక్ తూప్రాన్ నవంబర్ 25(ప్రజాస్వరం):**

మెదక్ జిల్ల తూప్రాన్ పట్టణంలో ప్లాట్ల కోసం అవుసులకుంట కట్టను అక్రమంగా చెరబట్టి నేలమట్టం చేసిన ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. చెరువు, కుంట కట్టలు తొలగించి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మార్గం సుగమం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ మాట్లాడుతూ, "నీటి నిల్వలకు ప్రాణాధారమైన కుంట కట్టను బుల్‌డోజర్లతో నేలమట్టం చేయడం తీవ్రంగా ఖండించాల్సిన పని" అని పేర్కొన్నారు. వెంటనే ఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన డిమాండ్ చేశారు. అవుసులకుంట కట్ట తవ్వకం, చెరబాట వెనుక మున్సిపల్ మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రభావశీలులు పేర్లు వినిపిస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి అక్రమ లేఅవుట్లు, అనుమతిలేని ప్లాట్లు తూప్రాన్ పరిధిలో పెరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం ఆందోళనకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పుడే నియంత్రణ చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో చెరువుల కట్టలు, కుంట కట్టలు యథేచ్ఛగా మాయమయ్యే పరిస్థితి నెలకొంటుంది" అని జానకిరామ్ గౌడ్ హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే భారతీయ జనతా పార్టీ ప్రజలతో కలిసి బహిరంగ నిరసనలు, చట్టబద్ధమైన ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమ భూకబ్జాలను అరికట్టేందుకు తూప్రాన్ పట్టణంలో అన్ని చెరువులు, కుంటల పరిరక్షణకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, బాధ్యత ఉన్న అధికారులను నియమించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు కూడా అనుమతులేమీ లేని ప్లాట్ల కొనుగోళ్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# సారు జైలుకుపోవడం ఖాయం.

- **విజిలెన్స్, ఐటీ శాఖలో కేసులు నమోదయ్యాయి.**
- **దత్తపుత్రుడి పైనా కేసులు నమోదు చేశారు.**
- **అభివృద్ధిపై చర్చకు సవాల్ విసిరితే తోక ముడిచారు.**
- **రెండేళ్ల కాలంలో 2 వేల 25 కోట్ల అభివృద్ధి పనులు చేశాం.**
- **మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆగ్రహం.**

**వనపర్తి ప్రతినిధి నవంబర్ 25(ప్రజాస్వరం):**

బిఆర్ఎస్ పార్టీలోని అత్యధికులు, కీలక నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని జైలుకు పంపించేందుకు తహతహలాడుతున్నారని వారి కోరిక మేరకు త్వరలోనే జైలుకు పంపిస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పై విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతకు ముందు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 2న, వనపర్తి పర్యటనలో భాగంగా సుమారు 2వేల 25 కోట్ల విలువ గల అభివృద్ధి పనులకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, 500 బెడ్ ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మహిళా పాలిటెక్నిక్ వసతిగృహం వంటి వాటికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కాగా ఇప్పటివరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై ఎలాంటి కేసులు, విచారణ జరగలేదని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ పేరుతో విద్యుత్ వినియోగం వాడకం, అక్రమంగా మోటారుతో నీటిని తరలించడం వంటి తప్పిదాలను సైతం నిలువరించామని ఇవన్నీ ఆయన చేసిన అవినీతి పనులేనన్నారు. కృష్ణానది భూగర్భంలో కేవలం రెండు గుంటల భూమి మాత్రమే కాల్వ వెంట పోయిందని చెబుతున్నారని గద్వాల కలెక్టర్ విచారణలో రెండున్నర ఎకరాలకు పైగా భూమిని ఆక్రమించినట్లు తేలిందని చెప్పారు. విజిలెన్స్ కేసులు నమోదు అయ్యాయని, ఐటీ శాఖలో నిరంజన్ రెడ్డితో పాటుగా దత్తపుత్రుడి పైనా కేసులు నమోదైనట్లు వెల్లడించారు. కెసిఆర్ కుటుంబంలో నలుగురి తర్వాత నేనే అని చెప్పుకొనే నిరంజన్ రెడ్డి వాటాల వ్యవహారంలో కుటుంబం నుంచి కవిత బయటకి వచ్చినట్లే నిరంజన్ రెడ్డిని బయటికి లాగుతామని చెప్పారు. విజిలెన్స్, ఐటీ శాఖల పరిధిలో నిరంజన్ రెడ్డి పై ఎఫ్ ఐ ఆర్ నమోదయాయని అవన్నీ సమయం, సందర్భం వచ్చినప్పుడు బయట పెడతామని హెచ్చరించారు. అభివృద్ధిపై బిఆర్ఎస్ అవినీతి పై చర్చించేందుకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికైనా, వనపర్తి లోని రాజమహల్ కు అయిన, రాజీవ్ చౌరస్తాకు అయినా లేదంటే నిరంజన్ రెడ్డి ఫామ్ హౌస్ కు అయినా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, తాము అనేకసార్లు సవాలు విసిరి వాస్తవాలను బట్ట బయలు చేసిన తర్వాత బిఆర్ఎస్ నాయకులు తోక ముడిచారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో లక్కాకుల సతీష్ కుమార్, రహీం తదితరులు పాల్గొన్నారు.






# బండమీడి వెంకటేశం చేస్తున్న కృషికి, నిబద్ధతకి ఇది నిదర్శనం.

**శంకర్ పల్లి నవంబర్ 25(ప్రజాస్వరం):**

కురుమ సంఘం అభ్యున్నతికి శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండమీది వెంకటేశం ఎనలేని కృషి చేస్తున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో సంఘం పటిష్టం చేయడమే కాకుండా బీరప్ప మల్లన్న స్వామి గుడి నిర్మాణాలకు సైతం ఆర్థికంగా సహాయం చేస్తూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న తీరు అభినందనీయం. సంకేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ మల్లన్న స్వామి దేవాలయం నిర్మాణానికి 101000/– ఒక్క లక్ష ఒక్క వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించడమే కాకుండా మంగళవారం స్వయాన సంకేపల్లి గ్రామానికి విచ్చేసి దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించి ప్రకటించిన నగదు సహాయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ సంకేపల్లి లక్ష్మణ్, కురుమ సంఘం గ్రామ అధ్యక్షులు పత్తి నరసింహ తో పాటు కులపెద్దలు, సభ్యులకు అందజేయడం జరిగింది. కురుమ సంఘం బలోపేతానికి ఆయన చేస్తున్న కృషికి ఇది నిదర్శనంగా ఉంది. అధ్యక్షుడు బండమీది వెంకటేశం కు సంకేపల్లి కురుమ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజాసేవలోకి ఇన్యాలపు హరికృష్ణ

**సిద్దిపేట నవంబర్ 25 (ప్రజాస్వరం):**

సిద్ధిపేట జిల్లాకు సమీపంలోని ఎన్సాన్ పల్లి గ్రామానికి చెందిన ఇన్యాలపు హరికృష్ణ చిన్ననాటి నుంచే ప్రజాసేవ పట్ల ఆసక్తి పెంచుకుని తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసుకున్నారు. చిన్న వయసులోనే జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌జీఓ)లో మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి గ్రామస్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రారంభించారు. స్థానిక సమస్యలపై గళమెత్తి ప్రజలకు అండగా నిలిచిన ఆయన కృషి ప్రశంసనీయం. జర్నలిజంపై ఆసక్తి కలిగిన హరికృష్ణ కొంతకాలం ఓ వార్తాపత్రికలో జర్నలిస్టుగా పని చేశారు. సామాజిక సమస్యలను వెలికితీసే అనేక వ్యాసాలు రాసి, పత్రికా రంగంలో గుర్తింపు పొందారు. ప్రజా సమస్యలను సమాజం ముందుకు తీసుకురావడమే కాక, సాధ్యమైన పరిష్కారాలను సూచిస్తూ పనిచేశారు. ఈ అనుభవం ఆయనలో మరింత సేవాస్ఫూర్తిని రగిలించింది. ప్రజల కోసం న్యాయపరమైన సహాయం అందించాలని లక్ష్యంగా



పెట్టుకున్న హరికృష్ణ, కష్టసాధ్యమైన పరిస్థితులను ఎదుర్కొంటూ ఉన్నత విద్య కొనసాగించారు. ప్రాథమికం నుంచి పదవ తరగతి వరకు ఊర్లోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఆయన, ఆర్థిక ఇబ్బందుల మధ్య కూడా పట్టుదలతో సిద్దిపేటలోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేశారు. "ఏదో సాధించాలి" అనే సంకల్పంతో గట్టి ప్రయత్నం చేసి నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీలో న్యాయ విద్యలో సీటు సంపాదించి లా పట్టా సాధించారు.

# పేద ప్రజల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం..




- **ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక నవంబర్, 25(ప్రజాస్వరం):**

పేద అభివృద్ధి కోసం ప్రభుత్వ కృషి చేస్తుందని దుబ్బాక అభివృద్ధి కోసం తన సహాయ శక్తుల కృషి చేస్తానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం బాధితులకు చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. కావాలని ఇతర రాజకీయ నాయకులు బదనాం చేస్తున్నారని నువ్వు గుర్తు చేశారు. అనంతరం స్థానిక బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప పడిపూజ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజాసాబ్ పాటకు భారీగా వ్యూస్..లైక్స్

ప్రభాస్ హీరోగా పాన్ ఇండియా సినిమా ది రాజా సాబ్ పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది కల్కితో వరల్డ్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ప్రభాస్ సినిమాపై అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి రిలీజ్‌గా ఈ సినిమా సిద్ధమవుతుండటంతో హైప్ మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, చిత్రబృందం నుంచి వచ్చిన తొలి పాట నవంబర్ 23 విడుదలైంది. కొంత ఆలస్యంగా వచ్చినప్పటికీ, ఆన్‌లైన్‌లో పాటకు మంచి స్పందన లభించింది. టాప్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా,ఈ పాటకు వచ్చిన వ్యూస్, లైక్స్ మాత్రం ఆకట్టుకునే స్థాయిలో ఉన్నాయి. విడుదలైన తొలి 24 గంటల్లో ఈ పాటకు దాదాపు 14.92 మిలియన్ వ్యూస్, 335.4ఐ లైక్స్ వచ్చాయి. ఇది పెద్ద రికార్డ్ కాకపోయినా, ఆలస్యంగా వచ్చిన పాటకు ఇవి గుడ్ నెంబర్స్‌గా పరిగణిస్తున్నారు. ప్రభాస్ తాజాగా చేసిన సినిమాలతో పోలిస్తే, ఈ పాటలో ఆయన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా, పాట యూట్యూబ్‌లో విడుదలైన తర్వాత కేవలం 23 నిమిషాల్లో 100ఐ లైక్స్ చేరుకోవడం పాటకు వచ్చిన వేగవంతమైన రెస్పాన్స్‌ను సూచిస్తోంది. ఇది ప్రభాస్ క్రేజ్‌కి నిదర్శనమని అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. పాట విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని విమల్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీనింగ్‌కు భారీగా అభిమానులు హాజరై మాస్ సెలబ్రేషన్స్ చేశారు. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. దీంతో 'ది రాజా సాబ్'పై అంచనాలు మరింతగా పెరిగాయి. త్వరలో రానున్న ట్రైలర్, మిగతా పాటలు ఎలా ఉండబోతున్నాయి, సంక్రాంతి సీజన్‌లో ఈ సినిమా




ఎంతటి మాస్ స్టార్మ్ సృష్టించబోతుందో అనే ఆసక్తి పెరుగుతోంది.

# 28న అఖండ2 ప్రీరిలీజ్ ఈవెంట్

- ముఖ్య అతిథిగా రానున్న సిఎం రేవంత్



నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబోలో అఖండకు సీక్వెల్‌గా వస్తున్న చిత్రం 'అఖండ'2. ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సంచలనం సృష్టించింది. ఇటీవల వచ్చిన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ జాజికాయ జాజికాయ భారీ వ్యూస్ రాబట్టిన ఈ సెన్సేషన్ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. డిసెంబర్ 5న అఖండ 2 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కు రెడీ అయింది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో జోరు పెంచింది టీమ్. అందులో భాగంగానే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా రాబోతున్నారు. ఇందుకు సంబంధించి అనౌన్స్ మెంట్ కూడా రాబోతుంది. అలాగే ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని కూడా మరో అతిథిగా పిలిచేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. కానీ బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉండడం వల్ల రావడం కుదరడం లేదట. సినిమా రిలీజ్ అయ్యాక సక్సెస్ మీట్ కి బన్నీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు డిసెంబరు 4న రాత్రి నుంచే ప్రీమియర్లు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గ అనుమతుల కోసం నిర్మాతలు ఎదురు చూస్తున్నారు.

## హేమ డెలివరీ కోసం
# ఆస్పత్రిని బుక్ చేసిన ధర్మేంద్ర

బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర, ఆరు దశాబ్దాలపాటు బాలీవుడ్‌కు ఎన్నో చిరస్మరణీయ చిత్రాలను అందించారు. ఆయన మరణవార్తతో సినీలోకం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. డ్రీమ్ గర్ల్ హేమమాలిని తో ప్రేమ, పెళ్లి వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. 19 ఏళ్ల వయసులోనే ధర్మేంద్ర.. ప్రకాష్ కౌర్ అనే మహిళను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దంపతులకు నలుగురు పిల్లలు ఉన్నారు. ఇక 1970లో 'డ్రీమ్ గర్ల్' హేమమాలినితో కలిసి చేసిన సినిమాల సమయంలో వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగి ప్రేమగా మారింది. 1980లో వీరు వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ధర్మేంద్ర ఇస్లాం మతం స్వీకరించి, దిలావర్ ఖాన్ పేరుతో హేమ మాలినిని వివాహం చేసుకున్నట్లు పెద్ద ఎత్తున పుకార్లు వచ్చాయి. హేమ మాలిని అంటే ధర్మేంద్రకు అంతగా పిచ్చి. ఇక 1981లో హేమ మాలిని తొలి బిడ్డకు జన్మనిచ్చింది. ఆ సమయంలో ధర్మేంద్ర చేసిన ఓ పనికి అందరూ షాక్ అయ్యారు. హేమమాలిని డెలివరీ టైమ్ దగ్గరపడుతున్న సమయంలో.. ఆమె కోసం ఏదైనా సమ్‌థింగ్ స్పెషల్‌గా చేయాలని భావించారు ఈ దిగ్గజ నటుడు. బిడ్డను కనే సమయంలో హేమ మాలినికి సౌకర్యంగా, గోప్యతకు భంగం కలగకుండా ఉండేందుకు మొత్తం నర్సింగ్ హోమ్‌నే బుక్ చేశాడు. నర్సింగ్ హోమ్‌లో ఉన్న 100 రూమ్‌లను బుక్ చేసినట్లు హేమ సన్నిహితురాలు నీతు ద్వారా వెలుగులోకి వచ్చింది. 'హేమ గర్భవతి అని ఎవరికీ తెలియదు. ఆ సమయంలో ఆమె గోప్యతకు



భంగం కలగకుండా ఉండేందుకు ధరమ్ జీ ఆసుపత్రిలోని అన్ని గదులను బుక్ చేశాడు' అని నీతు ఓ సందర్భంలో గుర్తు చేసుకుంది. హేమ`ధర్మేంద్ర జంటకు ఇద్దరు కుమార్తెలు. తొలుత ఇషా డియోల్ జన్మించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆహాన డియోల్ జన్మించారు. ప్రకాశ్ కౌర్`ధర్మేంద్ర జంటకు ఇద్దరు కుమారులు సన్నీ డియోల్, బాబీ డియోల్ ఉండగా, వారితో పాటు కుమార్తెలు విజేత, అజిత ఉన్నారు. ఇలా మొత్తం ఆరుగురు పిల్లలకు ధర్మేంద్ర తండ్రి అయ్యారు.

## వారణాసి లెవల్లో ఎన్టీఆర్
# నీల్ మూవీ ప్రమోషన్?



వారణాసి మూవీ టైటిల్‌ను భారీ ఈవెంట్ ద్వారా ప్రకటించిన విషయం తెలిసిందే. భారతీయ సినిమా ప్రమోషన్స్‌కు ఇది కొత్త నిర్వచనంగా మారింది. ఈ వినూత్న ప్రయత్నం దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, హాలీవుడ్ మీడియా దృష్టిని కూడా ఆకర్షించి గ్లోబల్ లెవెల్‌లో పెద్ద చర్చగా మారింది. సాధారణంగా టైటిల్స్‌ను పోస్టర్, గ్లింప్స్ లేదా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రకటిస్తారు. కానీ వారాణాసి యూనిట్ మాత్రం పాత్రలు, కథ, థీమ్ వివరించే క్రమంలో స్టేజ్ ఈవెంట్ ఏర్పాటు చేసి ప్రమోషన్‌లో కొత్త మైలురాయి సృష్టించింది. దీనికి మంచి రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ఇదే స్ట్రాటజీని ఎన్టీఆర్`ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న సినిమాకి ఉపయోగించనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్`ప్రశాంత్ నీల్ మూవీ టైటిల్‌పై భారీ ఆసక్తి నెలకొనగా, మూవీకి డ్రాగన్ అనే పేరు ఖరారు చేసినట్టు టాక్ వినిపిస్తుంది. అయితే డ్రాగన్' పేరు ఇంకా నిర్ధారణ కాలేదని మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ రవి శంకర్ స్పష్టం చేశారు. 'డ్రాగన్ కూడా ఓ ఆప్షన్ మాత్రమే. అధికారికంగా ఏ టైటిల్ ఫైనల్ కాలేదు. ఇది పూర్తిగా అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్. ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతరం చూపించబోతున్నాడు. టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వారణాసి మాదిరిగానే ప్రాజెక్ట్‌కి తగ్గ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని తెలిపారు. ఫిల్మ్ ప్రమోషన్‌లో భారీ ఈవెంట్ మోడల్ ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తోంది. సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రేక్షకులకు చెప్పే అవకాశం కలుగుతుంది. ఇలా చేస్తే గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంటుంది. హాలీవుడ్ మీడియా సహా విదేశీ ప్రెస్ అటెన్షన్, తక్కువ సమయంలో భారీ బజ్ క్రియేట్ చేయగలగడం, కంటెంట్‌పై తప్పుదారులు వెళ్లకుండా క్లారిటీ ఇవ్వడం కొత్త ట్రెండ్‌ను ఆమోదించేలా చేశాయి. వారణాసి ఈవెంట్ తర్వాత భారతీయ సినీ పరిశ్రమలో 'టైటిల్ రివీల్ ఈవెంట్' అనే కొత్త ప్రమోషనల్ ట్రెండ్ ప్రారంభమైంది. అదే మోడ్‌లో ఎన్టీఆర్ 'నీల్ ప్రాజెక్ట్ కూడా అడుగులు వేస్తుండటం అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది.

# భాగ్యశ్రీతో డేటింగ్ అంతా ఉత్తిదే





ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోయిన్ జంటగా వస్తున్న మూవీ ఆంధ్రాకింగ్ తాలూకా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా మొదలైనప్పటి నుంచి రామ్, భాగ్య శ్రీ డేటింగ్ లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్ గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళ్తున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండిరగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్. భాగ్య శ్రీ కూడా ఇదే విషయంపై స్పందిస్తూ.. రామ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే అని తెలిపింది. రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు.

# హరిణ్యారెడ్డితో 27న రాహుల్ పెళ్లి



స్టార్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనకి కాబోయే భార్య హరిణ్యా రెడ్డికు ఇచ్చిన స్పెషల్ గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. నవంబర్ 27న జరగనున్న వారి వివాహం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సంగీత్ వేడుకలు అట్టహాసంగా జరుగుతున్న ఈ సమయంలో రాహుల్ ఇచ్చిన సర్‌ప్రైజ్‌కి హరిణ్య తెగ ఫిదా అయింది. టీమ్ఇండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ని స్వయంగా సంగీత్ వేడుకకు ఆహ్వానించి, తన కాబోయే భార్యకు రాహుల్ స్పెషల్ ట్రీట్ ఇచ్చాడు. చాహల్‌ను చూసి హరిణ్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హరిణ్య తన సోషల్ మీడియాలో .. ఇంత పెద్ద గిఫ్ట్ నా జీవితంలో మర్చిపోలేను. థ్యాంక్ యూ రాహుల్! అంటూ చాహల్‌తో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. హరిణ్యా రెడ్డి చాహల్‌కు వీరాభిమాని. ఆమె తన పోస్ట్‌లో మా సంగీత్‌కు వచ్చి మా వేడుకను ప్రత్యేకం చేసినందుకు చాహల్ గారికి ధన్యవాదాలు అని రాసింది. ప్రస్తుతం రాహుల్ సిప్లిగంజ్, హరిణ్య రెడ్డి, క్రికెటర్ చాహల్ కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా, వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల రాహుల్, హరిణ్యా కలిసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన విషయం తెలిసిందే. హరిణ్యా రెడ్డి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె. నిశ్చితార్థం సమయంలో కూడా రాహుల్ ఆమెకు ఖరీదైన హ్యాండ్‌బ్యాగ్ గిఫ్ట్ చేసి అందరినీ ఆకట్టుకున్నాడు. నవంబర్ 27 ఉదయం 5 గంటల సమయంలో వీరి వివాహం జరగనుందని తెలుస్తుంది. కాగా, 'నాటు నాటు' పాట ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సిప్లిగంజ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అభినందించిన విషయం తెలిసిందే.బోనాలు, వినాయక చవితి స్పెషల్ పాటలతో రాహుల్‌కు అపారమైన క్రేజ్ ఉంది.

# 28న నెట్‌ఫ్లిక్స్‌లో మాస్ జాతర రిలీజ్




మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 75వ చిత్రం 'మాస్ జాతర'. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా కనిపించిన ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహించాడు. అక్టోబరు 31న ప్రీమియర్స్ తో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ ప్రీమియర్ షో నుండే ఈ సినిమా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. రొటీన్ రెగ్యులర్ కథ, బోరింగ్ స్క్రీన్ ప్లేతో ఆడియెన్స్ కు విసుగుతెప్పించాడు దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ క్రింజ్ కామెడి నవ్వుతెప్పించకపోగా విసిగించింది. కనీసం మినిమం వసూళ్లు కూడా రాబట్టలేక రవితేజ కెరీర్ లో మరో డిజాస్టర్ గా మిగిలింది. రిలీజ్ కు ముందే మాస్ జాతర డిజిటల్ రైట్స్ ను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. థియేటర్ లో ఫ్లాప్ అయినా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ నెల 28 నుండి నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురాబోతుంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ తీసుకువస్తుంది నెట్ ఫ్లిక్స్. థియేటర్ లో రిలీజ్ అయిన 28 రోజుల తర్వాత మాస్ జాతర ను స్ట్రీమింగ్ చేస్తుంది నెట్ ఫ్లిక్స్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999